వైశ్య ప్రబోధిని

తెలుగు మాస పత్రిక

సెప్టెంబరు 1996


శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి

28వ జన్మదిన సంచిక

సెప్టెంబరు 1996
సెప్టెంబరు 1995
సెప్టెంబరు 1994
సెప్టెంబరు 1993
సెప్టెంబరు 1992
సెప్టెంబరు 1991
సెప్టెంబరు 1990
సెప్టెంబరు 1989
సెప్టెంబరు 1988
సెప్టెంబరు 1987
సెప్టెంబరు 1986
సెప్టెంబరు 1985
సెప్టెంబరు 1984
సెప్టెంబరు 1983
సెప్టెంబరు 1982
సెప్టెంబరు 1981
సెప్టెంబరు 1980
సెప్టెంబరు 1979
సెప్టెంబరు 1978
సెప్టెంబరు 1977
సెప్టెంబరు 1976
సెప్టెంబరు 1975
సెప్టెంబరు 1974
సెప్టెంబరు 1973
సెప్టెంబరు 1972
సెప్టెంబరు 1971
సెప్టెంబరు 1970
సెప్టెంబరు 1969

ఉత్తర భారత యాత్రలు

		Frequency	Fare
1	Delhi-Shimla-Kulu-Manali-Chandigarh-Delhi	Every Friday	2,000
2	Delhi-Agra-Jaipur-Delhi	Every Monday	500
3	Delhi-Mussoorie-Haridwar-Rishikesh-Delhi	Every Friday	400
4	Delhi-Mathura-Brindavan-Agra-Allahabad-Varanasi-Saranath-Gaya-Budha Gaya-Lucknow-Ayodhya-Naimisaranya-Delhi	Every Friday	1,900

Fare includes complimentary Dormitary accommodation and transport/Guide charges. Tariff for Tour No.4, is inclusive of food also enroute, except at Delhi. We are running LTC tours for Central Government employees in collaboration with ITDC. All tours are by Super Deluxe buses, starting from our New Delhi office. Contact our offices for advance reservations.

మీరు ఢిల్లీ వచ్చినప్పుడు అధునాతన సౌకర్యములతో నిర్మింపబడిన మా "హోటల్ సదరన్"లో బసచేయండి. ఢిల్లీలో మా హోటల్‌లోని అమరావతి/సుప్రభాత్ రెస్టారెంట్లలో రుచికరమైన తెలుగు భోజనం, అరిశెలు, బందరు లడ్డు, బూంది, చెగోడీలు, మొదలగు తీపి/కారం పదార్థములు కూడా లభించును.

Our Super Deluxe Video buses & tourist cars are available on contract for tourists. Our recipts are approved for LFC purposes.

Air/Rail Reservations are also undertaken.

for more details, please contact

Southern Travels/Hotel Southern

(Recognised by Department of Tourism, Govt. of India, New Delhi.)

ఢిల్లీ లోని తెలుగు వారి ఏకైక వాణిజ్య సంస్థ

18/2, Arya Samaj Road, WEA Karolbagh, New Delhi - 110 005.

(Phones : 5722210 (6 Lines); 5739508; 5782932)

Our branches

1. Hotel Ayodhya Building, Lakdi-ka-pool, Hyderabad - 500 004. (Phones : 223658; 227233)
2. Hotel Raj Kamal Complex, Near Shivananda Stores, Kumara Park East, Bangalore - 560 001 (Phones : 2267040; 2262633)
3. Hotel Howrah Complex, Opp. Madras Central Railway Station, Madras - 600 003 (Phones : 564864; 585253)
4. No.10, Swarnalok Complex, Opp. Apsara Theatre, Eluru Road, Governorpet, Vijayawada - 520 002 (Phones : 62227, 66624)
5. Pavan Palace, Ground Floor, Opp. T.S.R. Complex, Dwarakanagar, Visakhapatnam - 530 016. (Phone : 545565, 541099)

With the best compliments from :

✆ : Offi : 20993
20744
Resi : 20538
Fact : 20655

REVATHI PULVERISERS

Manufacturers of :
INSECTICIDES AND PESTICIDES

Factory :
DUPADU (R.S.)
Kurnool - Bangalore Road,
Kurnool (Tq.) Kurnool Dist.

REGISTERED OFFICE :
40/353, Gandhi Nagar,
KURNOOL (A.P.)

FOR
Quality and top branded
Insecticides and Pesticides
Remember
REVATHI
to Increase your harvest
with the best qualities
AND
Best Quality of Barytes
other Minerals.

V.P.- A1

అఖిల భారత శ్రీశైల క్షేత్ర ఆర్యవైశ్య నిత్య అన్నపూర్ణ సత్రం

హెడ్ ఆఫీసు : కంభం　　స్థాపితం : 1961　　బ్రాంచి ఆఫీసు : శ్రీశైలం

✆ : 52262 ప్రకాశం జిల్లా.　　✆ : 87158 (S.T.D. 08524) కర్నూలు జిల్లా.

అతి పవిత్రమైన జ్యోతిర్లింగములలో రెండవది యైన శ్రీశైలం మహాక్షేత్రము పూర్వము దేవతల చేత, రాజుల చేత సేవింపబడిన విషయం పురాణముల ద్వారా వినుచున్నాము. సుమారు 1960 సం॥కు ముందు రవాణా సౌకర్యములు లేక గత వైభవము తగ్గినదనుటలో సందేహములేదు. ఒకవైపు రవాణా సౌకర్యములు మెరుగు అగుట, మరియొకవైపు అత్యంత శక్తివంతమైన హైడల్ డ్యామ్, ప్రక్కనే యున్న పవిత్రమైన కృష్ణానదిపైన నిర్మింపబడుచున్నందున యాత్రికుల రాకపోకలు అధికమైనవి.

1961 సం॥కు ముందే కేవలం మహాశివరాత్రి పర్వదినములలో వైశ్య యాత్రికులకు భోజన వసతులు కల్పించుచున్నా, మన కంభం వైశ్య సోదరులు నిత్యం వచ్చి పోవు యాత్రికుల యిబ్బందులు గమనించి ఎలాగైనా వైశ్య నిత్య అన్నదానము జరుప వలయుననే సంకల్పముతో 1961న శ్రీ భ్రమరాంబా మల్లికార్జునుల వారి అనుగ్రహంతో కంభం వైశ్య సోదరులు ఒక సంఘముగా ఏర్పడి బాడి రిజిష్టరు చేయించి నిత్య అన్నదానం జరుపుచుండిరి. 1963లో దేవాదాయ శాఖ కేటాయించిన స్థలమున పూజ్యశ్రీ సత్యసాయిబాబా గారి సువర్ణ హస్తములతో 5.12.63న తేదీన శంకుస్థాపన గావింపబడినది. అట్టి ఈ అఖిలభారత శ్రీశైలక్షేత్ర ఆర్యవైశ్య నిత్య అన్నపూర్ణ సత్రం, శ్రీశైలం. దినదినాభివృద్ధి చెందుచూ ప్రస్తుతం అన్ని సౌకర్యములు గలిగిన 109 గదులు, భోజనశాల, ప్రార్థనామందిరం, కళ్యాణ మండపం, సమావేశ భవనము, గోసంరక్షణశాల, 24 గంటలు నీటి వసతి కలిగి పలు ప్రాంతముల నుండి వచ్చు యాత్రికుల మన్ననలనుబడయుచున్నది. నిత్యం రెండు పూటలు అన్నదానం జరుపుచూ, మహాశివరాత్రి పర్వదినమునను, ప్రతి కార్తీక మాసము రెండవ సోమవారం నుండి మూడవ సోమవారం వరకు జరుగు వార్షిక శంకర శివనామ సప్తాహము సందర్భముననూ వచ్చు వేలాది వైశ్య యాత్రికులకు ఉచిత భోజన వసతి సౌకర్యములు కల్పించుచు వినోద కార్యక్రమములు నిర్వర్తించుచున్నాము. ఈ క్రింద తెలిపిన పద్ధతుల మేరకు పై మన సత్రమునకు పైకం చెల్లించిన దాతలందరు ప్రశంసనీయులు.

<u>అక్షయ మహారాజ పోషకులు :</u> ఈ సత్ర సంఘమునకు రు.11,500-00లు సమర్పించిన దాతలు అక్షయ మహారాజ పోషకులుగా పరిగణించబడుదురు. అట్టి పైకమును షెడ్యూల్ బ్యాంక్‌లలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయబడి అందుపై వచ్చు వడ్డీతో ప్రతి సంవత్సరము దాతకోరిన పేరుతో ఒక మహారాజ పోషక సభ్యత్వం పొందగలరు. అట్టి సభ్యత్వం పొందు దాతలు అక్షయ మహారాజ పోషకులుగా పరిగణింపబడుదురు. అక్షయ మహారాజ పోషకుల "18×15" అంగుళములు (ఫ్రేమ్‌తోసహా) గల దాత ఫోటో సత్రం ఆఫీసునందు బిగించబడును.

రు.1160-00లు ఇచ్చిన దాతలు ఈ సత్రమునకు మహారాజ పోషకులుగాను, సర్వసభ్య సమావేశమునకు సభ్యులుగాను ఉందురు. ప్రతి సంవత్సరము దాతకోరిన రోజున వారి పేర సత్రములో యాత్రికులైన వైశ్య సోదరులకు సంతర్పణ జరుపబడును. ఆ రోజు రాత్రి దాతపేర సాధువులకు అన్నదానము చేయబడును. "12×10" సైజులో దాత ఫోటో సత్రావరణములో పెట్టబడును.

రు.116-00లు ఇచ్చిన దాతలు ఈ సత్రమునకు జీవిత సభ్యులుగా ఉంటారు. ప్రతి కార్తీక శుద్ధ పాడ్యమి రోజున వీరందరి తరపున శ్రీ భ్రమరాంబా సహిత మల్లేశ్వర స్వామి వారికి కళ్యాణము జరిపించి, పూజా ప్రసాదాలు, సత్రము యొక్క జమ, ఖర్చులతో పోస్టు ద్వారా దాతలకు పంపబడుతాయి.

యన్.బి. : ప్రతియొక్క స్తోమత కలిగిన వైశ్య సోదరులు ఏదో ఒక పద్ధతిన సహకరించి సత్రాభివృద్ధికి తోడ్పడగలరని ఆశించు చున్నాము.

పోలిశెట్టి సత్యనారాయణ　　యక్కలి. బాలరత్నం

అధ్యక్షులు　　మరియు కార్యవర్గ సభ్యులు　　ప్రధాన కార్యదర్శి

వైశ్య ప్రబోధిని

(మాసపత్రిక)



స్థాపితము

1969



సంపుటి

28



సంచిక

1



సెప్టెంబరు - 1996



సంపాదకులు :

'సంఘోద్ధారక'

'వైశ్యభూషణ'

పి.లక్ష్మీకాంతం శ్రేష్ఠి



ప్రాప్తిస్థానం :

వైశ్య ప్రబోధినీ

కార్యాలయం

"వాసవీ భవన్"

జయనగర్ కాలనీ,

కడప - 516 002.

ఫోన్స్ : 25025,

24911

సంపాదకీయం

సమర్పణ

వైశ్యప్రబోధిని ఈ నెలతో ఇరవై ఎనిమిదవ సంవత్సరములో అడుగు పెట్టూ ఉంది.

సమాజాభ్యున్నతే ధ్యేయంగా సాగుచున్న ఈ అక్షర రూప కృషికి తోడ్పడిన, తోడ్పడుచున్న వారందరికీ మా నమస్సులు.

ముఖ్యంగా, ప్రసిద్ధ ఆడిటర్లు శ్రీ సి.కె.సంపత్ కుమార్, శ్రీ టి.జె.సేతురామన్ గారలకూ,

ప్రసిద్ధ న్యాయవాదులు శ్రీ సి.వి.సత్యనారాయణ శ్రేష్ఠి గారికీ,

మా కృతజ్ఞతలు.

పత్రికకు ప్రకటన కర్తలు గుండెకాయ వంటివారు. ఈ పత్రికలో ప్రకటనలిచ్చి సహకరిస్తున్న వారందరికీ మా సుమాంజలులు.

వైశ్యప్రబోధిని ముద్రణాలయాన్ని ఏర్పాటు చేసు కొనుటలో సహకరించిన ఉదార హృదయులకూ, వైశ్య ప్రబోధిని స్వంత ముద్రణాలయ భవనాన్ని సమకూర్చు కొనుటలో సహకరించిన పవిత్ర హృదయులకూ మా కైమోడ్పులు.

సర్వ ప్రకృతీ సర్వదా - సర్వదా సస్యశ్యామలమై, సర్వజనానందమై భాసిల్లాలి అని ఆకాంక్ష.

ప్రచురణకు విషయాన్ని పంపి అంతటితోనే తమ బాధ్యత ముగిసిందనీ, మేము పంపిన సమాచారాన్ని ప్రకటించలేదనీ పదే-పదే మాట్లాడే వారికో విజ్ఞప్తి - ప్రచారము విషయములో ఉన్న శ్రద్ధనూ, ఆసక్తినీ పత్రికా పోషణలో కూడ చూపించమని.

- ప్రచురణకర్త - సంపాదకులు.

'అవాచి' ధర్మనిష్ఠ

(గతసంచిక తరువాయి)

అది నల్లమల్ల అడవి - శ్రీశైల - అహోబిల పుణ్యక్షేత్రాల మధ్య ప్రదేశము. అందులోని కొంత విశాలమైన బయలులో మల్లారెడ్డి ప్రస్తుత నివాసము. ఆ నివాస స్థానము వద్దకు వెళ్ళుటకు మానవులకు బహు కష్టసాధ్యము. అత్యంత విశ్వాసం గల భటులతో ఆ నివాసం దిగ్బంధనం కాబడి ఉంది.

తూర్పు సముద్రమునుండీ పశ్చిమాన అహోబిలము వరకు, ఉత్తరమున కృష్ణా తీరమునుండి దక్షిణాన పెన్నా తీరము వరకూ గల భూభాగము మధ్యాంధ్ర దేశము. మధ్యాంధ్రమున యవన భటుల నిర్మూలనం చేయు విషమైన ఆలోచనలో ఉన్నాడు మల్లారెడ్డి.

ప్రభూ! మీ దర్శనార్థము ఎవరో నూతన వ్యక్తులు వచ్చారు - అని వార్త వచ్చింది.

తానున్న ప్రదేశము చాలా రహస్యమైంది. ఇతరులు తెలుసుకొనుటకే గాదు వచ్చుటకూ దురవగాహమైంది. ఇచ్చట నూతన వ్యక్తులు ఎలా వచ్చారు! అని ఆలోచన అయనకు గలిగింది. ఆశ్చర్యపోయాడు కూడ.

మల్లారెడ్డి ఇవతలికి వచ్చాడు.

వచ్చిన వారు శిల్పులవలె గోచరిస్తున్నారు. ఈ దేశపువారుగా కూడ అగుపించ లేదు. దక్షిణ దేశపు వారుగా ఉన్నారు. వారు వినయముతో నమస్కరించి, మల్లారెడ్డికి రెండు ఖడ్గములు, రెండు ధనస్సులు, రెండు అంబుల పొదలు కానుకగా అర్పించారు. మల్లారెడ్డి వాటిని పరిశీలించాడు.

మునుపు పదములు. అవి శ్రేష్ఠమైన ఆసి కర్ర వారికి చెందినవి. వాటి పొడవు ఇరవై అంగుళాలు, రంగూ, ఆకారమూ, వెడల్పూ, నిర్మాణములలో రెండూ - విభిన్నములు. ఒక దానిది లేతనీలి రంగు. మరొక దాని రంగు స్వచ్ఛమైన తెలుపు. ఒకదాని వెడల్పు మూడున్నర అంగుళాలు. రెండవది రెండున్నర అంగుళాల వెడల్పు గలదే. ఒక దానిపై ఢుఫి బీజము. రెండవది చక్రచిహ్నం గలది. మొదటిది గట్టిగా ఉంది. రెండవది తెల్లగానూ, సన్నగానూ ఉండి జవజవ లాడుచూ ఉంది. వాటి పదునులో కూడ తేడా ఉంది. మొదటిది కొంచెము కఱకు - రెండవది తాకితేనే కోసికొన గల పదును గల చుఱకత్తి వంటిది. ఒకదానికి ఐదు డోర్యములు (చారలు). మరొకటి మూడు డోర్యములు కలది. ఆ రెండింటినీ నిశితంగా పరిశీలించిన మల్లారెడ్డికి వాటిలో ఏ దోషమూ కనిపించలేదు.

తదనంతరమాయన తనకిచ్చినరెండు దనస్సులనూ పరిశీలించాడు. వాటి నిర్మాణ చాతురికి అబ్బుర పోయాడు. ఒకటి ఒకే ముక్కతో చేయబడింది. రెండవది పలుముక్కలు కలుపగా తయారైనది. ఆ ముక్కలన్నీ కూడ ఒకటిగా కలుపబడినవి. మామూలు చూపులకు అది ముక్కలతో చేయబడినదిగా కన్పించదు. పదునారు పిడికిళ్ళ పొడవుగల ఆ ధనువులు యుద్ధానికి అనుకూలములైనవి. అయితే ఒకదాని రెండు చివరలూ

బంగారు పూత పూసినవి. రెండవ దానికి రెండు చివరలా వెండిపూత. ఒకదాని నశిక (ఒఱ లేక కవచము) బంగారుది. రెండవదానిది వెండి నశిక. చిత్ర విచిత్రములైన రూపాలలో ఉన్న ఆ ధనస్సులు ఆకారములలో కూడ చిత్రతమములే. పరీక్షించి చూచిన ఆయనకు అవి ముచ్చట గొలిపాయి.

అంబుల పొదిపై ఆయన దృష్టి సారించాడు. అవి రంగులలో రమణీయంగా తయారైనవి. సన్నగా లక్కపూతను పూసి, ఆ పూతపై వృషభముల చిత్రాలను వ్రాశారు. ఆ వృషభాలు కూడ ముందటి రెండు కాళ్ళనూ పైకెత్తి చెంగున ముందుకు దూకుచున్నవా! అనిపిస్తున్నవి. వాటిని తిలకించిన మల్లన్నకు ధర్మదేవతయే అత్యుత్సాహంతో, చెంగున ముందుకు దూకుచున్నదా అని అనిపించింది.

ఇక బాణములు. అవి బహువిధ ప్రయోగముల కనుకూలములు. సూచీ ముఖములు, అర్ధచంద్ర ముఖములు, శిలీముఖములు, నాళీ ముఖములు, శునక ముఖములు, కంక ముఖములు, ఉలూక ముఖములు, సర్ప ముఖములు - అని బాణముల రకాలు. ఆ బాణములు మూడు సమాన భాగములలో చేయ బడినవి. బాణమునకు తుల చాలా ముఖ్యము. ఆ తుల నిర్మాణాన్ని పరిశీలించారు. చాలా చక్కగా ఉంది. వ్రేలిపై బాణమును రెండు-మూడు భాగములు కలియచోట ఉంచుకొని ఈ తులను పరీక్షిస్తారు. ఆ బాణములలో కొన్ని మూడు గడులు కలవి. మరికొన్ని నాలుగు గడులు కలవి. ఇక, ఆ విండ్లకు గల నారులు అవి చాలా గట్టిగా ఉండి బాగా ఊపునిస్తున్నవి.

మల్లారెడ్డి ఆ కాన్కలను పరీక్షిస్తున్నంత సేపూ ఆ కాన్కలను తెచ్చిన దూతలు మౌనముగా నిలబడి మల్లారెడ్డి పలుకరింపుకు వేచి ఉన్నారు.

ఆ కాన్కలను పరిశీలనను ముగించిన మల్లారెడ్డి 'మీది ఏ వూరు' అని ప్రశ్నించాడు.

'కాంచీపురము' దూతల జవాబు. ఆ సమాధానములో 'దక్షిణా పదవాసుల యాస' స్పష్టంగా ఉంది.

"మిమ్ము సందర్శించుటకు వచ్చాము, మా ప్రభువులు శ్రీ త్రిపురాంతక దేవర పాద పద్మారాధకులు జగజెట్టి అవచి దేవయ సెట్టివారు మీరు ఇక్కడున్నట్లు చెప్పి ఈ కానుకలతో పంపారు" అని ఆ దూతలు మల్లారెడ్డి తిరిగి వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

అవచి తిప్పయ పేరు వినగానే మల్లారెడ్డి హృదయము ఆనందముతో గంతులు వేసింది. "ఏమీ అవచి దేవయ సెట్టి వారా! ఎక్కడున్నారు. దయచేయ మనండి" అని మల్లా రెడ్డి పలికాడు.

ఆ దూతలు వెళ్ళి కొంతసేపటికి 'అవచి' వారిని వెంటబెట్టుక వచ్చారు. ఆయనతో బాటు మరో ఇద్దరు పెద్దలు కూడ వచ్చారు.

మల్లారెడ్డి వారికెదురు వెళ్ళి, స్వయంగా పిలుచుకొని వచ్చి అర్ఘ్యాసనాలను చూపి, కూర్చుండజేసి ఆచారానుగుణమైన మర్యాదలు చేశాడు.

అనంతరము ఆపవి దేవయ విషయాన్ని ప్రస్తావించాడు. మల్లారెడ్డి! మీ సోదరులు వేమారెడ్డినీ, మీ మేనమామలు చిట్టియ్య. నాగయ్య ప్రభువులను కూడ చూచాము. మీ అన్నారెడ్డి అన్నయ్యను కూడ కలసి కొన్నాము. వారంతా కుశలంగా ఉన్నారు. వారంతా కూడ ధర్మోద్యమములో ఎంతో జాగరూకులై ఉన్నారు. వారూ, మీరు ఈ మధ్యాంధ్ర దేశాన్ని యవనకంటక నిర్ముక్తము చేయుటకు చేయుచున్న ప్రయత్నాలను విని పరమానంద మొందితిమి. మీ అందరిలోనూ ఉత్సాహమూ, శౌర్యమూ ఇబ్బడి ముబ్బడిగా ఉంది. ఈ ఉద్యమాన్ని నిర్వహించుటకు మీకు గల బంధు సంపద కూడ గొప్పదే. మీ ఉద్దేశాన్ని ఎఱిగి సహకరించగల జన సమూహమూ మీకున్నది. కానీ ఈ ఉద్యమానికి అవసరమగు అయుధములూ, తురగములూ, గజములూ మీకు లేవు. వాటిని మీకు శీఘ్రముగా అందించు తలంపుతో ఇక్కడ వచ్చాము. అంతేకాదు. యవనులతో వర్తకము చేయుచున్న వారిని కలసి వారికి అయుధములు ఇవ్వకుండానూ, అధవా ఇచ్చినా అవి దోషపూరితములు గానూ ఉండు ప్రయత్నాలను కూడ ఆరంభించాము. ఆ ప్రయత్నములలో కొంత పురోగతిని కూడ సాధించాము.

ఈ మహోద్యమములో మీరు విజయులు అగుటకు అక్కడక్కడ గల నాయకులు బలపడాలి. వారికి ధైర్యాన్ని కలిగించాలి. అందుకు అనువుగా ఈ దేశములోని నాలుగు మూలలా జరుగుచున్న ఇందుకు సంబంధించిన ప్రయత్నాలను వారికి తెలియ జేయాలి. ఈ పని మా వర్తకులకే సాధ్యము. ఇందుకు తోడు తురుష్కులలోనే ఉత్తరాది వారూ, దక్షిణాది వారూ అను విభేదాలను రెచ్చగొట్టు ప్రయత్నాలను ఆరంభించాము. వింధ్యకు దక్షిణాన ఉన్న యీ భూమి అంతాకూడ అతి శీఘ్రముగా యవనుల బారి నుండీ రక్షింపబడు శుభ సమయము ఆసన్న మైనది.

అయితే, ఈ నా ప్రయత్నాలన్నీ కూడ - ఈ మధ్యాంధ్రమున మీరందరూ సాధించే-కార్యముపైన్నే ఆధారపడి ఉంది. మీకు గల బంధు సంపద చాలా గొప్పది. ఇందుకు మీరు పూనుకొనుట మిక్కిలి విశేషము. పైగా ఇక్కడ యవనుల బలము గూడ అంతంత మాత్రమే. ఈ ఉద్యమానికి ఇతర భాగాల వారికి కూడ దారి చూపినవారు మీరే. అందుకే మిమ్ములను అభినందించుటకూ మీకు అవసరమైన ఆర్థిక శారీరక సహాయాన్ని అందించుటకే మీ వద్దకు స్వయంగా వచ్చాము. మీ కార్యదీక్ష మాలోని ధర్మ దీక్షను, మరింత ఉద్ధృతం చేసింది.

ఇది మనకు చాలా మంచికాలము. కాకతి ప్రతాప రుద్రదేవ మహారాజులు ఢిల్లీ సుల్తానుల చెఱనుండి తప్పించుకొన్నారనీ, ఢిల్లీ సుల్తాను తన రాజధానిని దేవగిరికి మార్చు ప్రయత్నములో ఉన్నాడనీ, ఉత్తర దేశములోని ప్రజలు కరువు, కాటకాలకు గురియై పన్నులు కట్టలేక ప్రభుత్వముపై తిరగబడు చున్నారనీ వార్తలు అందు చున్నవి. ప్రతాప రుద్రదేవులు తప్పించు

కొన్నాడన్నది కొంత సందేహాస్పదమే అయినా - మనము ఆయన తప్పించు కొన్నట్లుగానే ప్రచారం చేయాలి.

అవచి మాటలు వింటున్న మల్లారెడ్డి ఆనందంలో తన్మయుడగు చున్నారు. అది అంతా ఒకతీయని కలగా ఆయనకు కన్పిస్తూంది.

అవచి వారి ప్రతిష్టనూ, ప్రతిభనూ, కార్యదీక్షనూ, దేశభక్తినీ, ధర్మనిష్టనూ - మల్లారెడ్డి ముందే విని యున్నాడు. శ్రేష్ఠిగారి పడవలు సప్త సముద్రాలలో తిరుగుచూ ఉంటాయి. భరత ఖండములోని రాజులే కాక, సప్త ద్వీపములలో గల ప్రభువులు ఎందరో ఈ శ్రేష్ఠికి అప్తులు. మిత్రులు. అందువల్ల దేశమంతటిలో వీరికి తెలియనివారు ఉండరు. తెలియని విషయమూ ఉండదు. సప్త సముద్రాలకు ఆవల జరుగు విశేషాలు కూడ ఎప్పటికప్పుడు ఎఱుక పరచు వేగులు కలవారు. త్యాగములోనూ; ధైర్యము లోనూ, శౌర్యములోనూ అవచి మేటి. అవచి ధర్మనిష్ఠ జగత్ప్ర సిద్ధము. ఎంత కఠిన కార్యాన్ని కూడ అవచి సాధింప సమర్థుడు.

శ్రేష్ఠి మాటలు వింటున్న మల్లారెడ్డికి, ఈయన వ్యాపారికదా! మా ఉద్యమం మీద అభిమానం ఉండవచ్చు. కానీ ధనము లేకుండా ఇన్ని వస్తువులు ఇచ్చునా! కొనేందుకు మా వద్ద ధనము లేదే? - అను సందేహము కలిగింది. ఆ సందేహముతో ఆయన ముఖ కవలికల్లో కొంత మార్పు కనిపించింది.

అవచి అది గ్రహించాడు.

మీరు ఈ ఉద్యమములో విజయాన్ని సాధించుటకు కావలసినవన్నీ సమ కూర్చుతాము. అందుకు ఖరీదుగా మీరు ఏమీ ఇవ్వవద్దు. మోటుపల్లిరేవు ఇప్పుడు యవనుల వశములో ఉంది. దాన్ని తప్పించిన చాలు. ఒక లక్షకు తక్కువ లేకుండా మీరు కోరిన అయుధాలనూ. రెండువేల గుఱ్ఱాలనూ, నూరు గజములనూ మీరు కోరిన చోటుకు తెచ్చి మీ స్వాధీనం చేస్తాము. వీటన్నింటినీ కూడ ఆరునెలలలోపే మీకు చేర్చుతాము. వాటితో పని తీరిన తర్వాత మిగిలి ఉన్న వాటిని వాపసు తీసుకుంటాము. ఈ ధర్మ కార్యములో నష్ట పడిన వాటికి మూల్యాన్ని తీసుకోము. వాటిని భగవదర్పితములుగా బావిస్తాము. లేక, అప్పటికి మీకు చాలినంత ధనము లభించిన యెడల మీకు ధర్మమని తోచిన దానిని ఇచ్చి ఆ మిగిలిన ఆయుధాలనూ, గుఱ్ఱాలనూ, గజాలనూ మీరే తీసుకోవచ్చు.

అవచివారి ఉదార బుద్ధినీ, ధర్మనిష్టనూ గురించీ కథలు, కథలుగా విని ఉన్నవాడైనా మాల్లారెడ్డికి ఆయన మాటలపై సందేహము కలిగింది. అతిశయిస్తున్న సందేహాన్ని అదుపులో పెట్టుకొని 'విస్సన' మంత్రిని రమ్మని కబురంపాడు.

శ్రేష్ఠి మహనీయా! మీతో వచ్చిన యీ ఇర్వురునీ మాకు పరిచయం చేయలేదు అని ప్రశ్నించాడు.

మంచిది మల్లారెడ్డి! వీరు కమలనాభా మాత్యులు, ప్రతాప రుద్రదేవునిచే పూజలందుకొన్న భూసుర శ్రేష్ఠులు. కాల్పట్టణానికి అధీశుడు. ఆ కాల్పట్టణము ఇప్పుడు తురకల వశములో ఉంది. మహావిద్వాంసులు. (కాల్పట్టణము తూర్పు

తీరమండళి కాశీ పట్టణమని పెక్కురి అభిప్రాయము.)

ఆ మాటలు విన్న మల్లారెడ్డి ఆ కమలనాభా మాత్య భూసురాగ్రనికి - వినయముతో వందనం చేసి మీ సందర్శనచే ధన్యుడను అయ్యానన్నాడు.

శీఘ్రమే విజయం లభించుగాక! కమలనాభా మాత్యుని ఆశీర్వాదము.

'వీరు రత్తగేహి' అని శ్రేష్ఠి తనవెంట నున్న రత్తగేహిని మల్లారెడ్డికి చూపించి, మాకు పరమాప్తులు. శత్రువులకు యముని వంటివారు. శ్రీ విషయము వీరి వాస స్థానము. మద్య ద్వీపములో వీరి నౌకలు ఉంటాయి - పరిచయం చేశాడు.

రత్తగేహి పర్వతాకారుడు. మహా బలిష్ఠుడు.

మల్లారెడ్డి ఆ మహాకాయుని చేతులు పట్టుకొన్నాడు.

రత్తగేహి సంతోషముతో నవ్వాడు.

ఇంతలో విస్సన మంత్రి అక్కడికి వచ్చాడు.

అవచి తనకు చెప్పిన దంతా వివరించి ఆముగ్గురినీ పరిచయం చేశాడు మల్లారెడ్డి - విస్సన మంత్రికి.

మహాసంతోషము. మోటుపల్లిని - స్వాధీనము చేసుకొనుటకు గజబలమూ, అర్థబలమూ, ఆయుధ బలములూ చాలవు కదా! - విస్సన.

"కావచ్చు ఇంకా మీకేమి కావలె. విస్సన - మంత్రీ చెప్పండి. నా శక్తికి అవి మించినవి కానిచో సమకూర్చెదను" అవచి.

"నౌకలు, సరుకులు తెచ్చే నౌకలేకాక, యుద్ధమునకు అనుకూలములగు పెద్ద నౌకలూ కావాలి" "ఆ పెద్ద నౌకలు మీ వద్ద ఎన్ని ఉన్నవి.

విస్సన అన్న ఈ మాటలు కమలనాభా మాత్యునికి ఆశ్చర్యాన్ని కలిగించాయి. అవచి వారి సామర్థ్యము విస్సనకు తెలియదని ఆయన గ్రహించాడు.

విస్సన మంత్రీ! నౌకలు సామాన్యముగా కప్పలు. జోగు, సంపాను అని మూడు రకాలు. ఈమూడు రకాలూ అన్నిపనులకూ ఉపయోగిస్తాయి. అయితే వాటి నిర్మాణ ప్రదేశాన్ని బట్టి రూపములోనూ, పేరులోనూ మాత్రమే మార్పు. కొద్ది మార్పులు చేస్తే మూడు రకాలూ యుద్ధమునకు ఉపయోగ పడ్తాయి. సముద్ర యానములో ఉప ద్రవములు ఎదురైనపుడు ఈ మూడు రకాల నౌకలు కూడ సర్వదా యుద్ధ సన్నద్ధమయ్యే ఉంటాయి. ఈ మూడు రకాల నౌకలేకాక, 'పల్లి పలిక' అను మంచు నౌకలు కూడ ఉంటాయి. 'అవి వీటికి అనుబంధాలు. అవచి దేవయ నౌకలు ప్రధానంగా వ్యాపారము కొరకే సప్త సముద్రాలలో తిరుగుచూ ఉంటాయి. శ్రీ విషయము, మలయ ద్వీపము, యవ ద్వీపము, సువర్ణ ద్వీపము, బల ద్వీపములకు సింహపురి మీదు గానే వెళ్ళాలి" కమలనాభుడు.

మల్లారెడ్డి శ్రద్ధతో వింటున్నాడు.

విస్సన మంత్రికి బాగుగా అర్థము కాలేదు

కమలనాభుడు గ్రహించాడు.

రత్తగేహి వద్దగల చుట్టుగా ఉన్న పటాన్ని తీసుకొని, దానిని విప్పి విస్సనకు చూపించాడు.

విస్సన ఆ పటాన్ని తిలకించాడు. ఏఏ ద్వీపములు, ఏఏ దేశాలు ఎక్కడెక్కడ ఉన్నవీ, నౌకలు నిలుచు స్థలములుగల పట్టణాలు, సముద్రపు దొంగల నిలయాలు

అందులో స్పష్టంగా ఉన్నాయి.

విస్సన మంత్రి అవచి వారి వర్తకాన్ని గురించి - ఇప్పటికి కొంత మీరు గ్రహించే ఉంటారు. సముద్రము మీద ఓడ బయలు దేరినప్పటి నుండి అనేక ప్రతిబంధకములు ఎదుర్కొనాల్సి ఉంటుంది. అందులో కొన్ని దైవికములు. కొన్ని మానవ కల్పితములు. అనుకూలము గాని వాయు ప్రసారం వలన నడి సముద్రములో ఓడ తరంగముల తాకిడికి తట్టుకోవాల్సి ఉంటుంది. ఓడ దొంగలు ఏ క్షణములో నైనా వచ్చి ముట్టడిస్తారు. వారికి పగలు రాత్రి అనే భేదం ఉండదు. వారితో పోరాడుటకు ఎప్పుడూ సిద్ధంగా ఉండాలి. సముద్ర దస్యులు మహా మోటువారు. నేలపై యుద్ధములు చేయు మీకు వారి యుద్ధ తీవ్రత తెలియదు. స్వయంగా కత్తి పట్టి సముద్ర దస్యులను ఉక్కడగించు ఈ అవచి తిప్పయ్యకూ, వారితో అనేక సార్లు పోరాడి వారిని పారద్రోలిన ఈ రత్తగేహికే తెలుస్తుంది. సరుకులు రేవులో దిగిన తర్వాత - అక్కడి స్థానిక అధికారులూ, ఒక్కొక్క సమయములో ప్రజలూ కూడ కొన్ని ఇబ్బందులు కలిగిస్తారు. వాటిని ఎదుర్కొని కార్యసాధన చేసుకోవాల్సి ఉంటుంది. అవచి, ఆయన బృందమూ ఎప్పుడూ ఈ విషయాలలో అప్రమత్తులై ఉంటారు. సింహపురి నుండి అవతలివైపు వెళ్ళుటలో, సముద్ర దొంగలు అటు నావలు ఇటు, ఇటు నావలు అటూ వెళ్ళ కుండా చేసి ఎక్కువగా సుంకాలు వసూలు చేస్తారు. సింహపురికీ, ఆవలనున్న ద్వీపములకూ మధ్యగల దూరము నాలుగు పగ్గములు మాత్రమే. అందువల్ల నాలుగు పగ్గములు ఒకదానితో నొకటి చేర్చి పట్టుకొన్న నౌకలు స్తంభించి పోతాయి. ఇటువంటి సందర్భాలలో సామము, దానము, భేదము, దండము అను నాలుగు రకాల ఉపాయాలనూ ప్రయోగించాల్సి ఉంటుంది. ఒకప్పుడు దండ ప్రయోగము తప్పదు. ఆ ప్రయోగం కూడ చాలా కఠినంగా ఉండాల్సి ఉంటుంది. అన్నిటిలో సమర్థుడు కాబట్టే ఈ అవచి వ్యాపారము ఇంతగా పెరుగుచూ ఉంది. వర్తకానికి మూల స్థానమైన - ఈ భరత ఖండములో ఈ మధ్య జరిగిన రాజకీయ పరిణామాల వల్ల అశాంతి చెలరేగి సరి క్రొత్త చిక్కులు ఎదుర్కొనాల్సి వచ్చింది.

శ్రేష్ఠి గారికి పల్లికలు కాక యెనభై నౌకలున్నవి. వీటిలో ఒక్కొక్క దానిలో వేయి మందికి తక్కువ కాకుండా ప్రయాణం చేయుటకు వీలగు పెద్ద నౌకలు కూడ ఉన్నాయి - అని ముగిస్తూ కమలనాభా మాత్యుడు విస్సనమంత్రికి శ్రేష్ఠి గారి శక్తి అవగతమై ఉంటుంది - అన్నాడు.

అంతా విన్న విస్సన,

"మీరు వ్యాపారులు కదా! వర్తకులు లాభము లేకుండా ఏ పనీచేయరనుట ప్రసిద్ధము కదా! ఈ వ్యవహారములో లాభమంతా మాదిగా కన్పిస్తుంది. శ్రమ, వ్యయమూ అంతా మీది. ఇందులోని అంతరార్థము తెలియుట లేదు.అన్నాడు.

విస్సన మాటలు కమలనాభునికీ, రత్తగేహికీ ఆగ్రహాన్ని కలిగించాయి.

అవచి తిప్పయ శాంతముతో చిఱు నవ్వులతో -

విస్సన మంత్రీ! ఆ విధముగా మీరు మమ్ములను ప్రశ్నించడములో తప్పులేదు. మనసులో ఉన్న విషయాన్ని ఇలా స్పష్టంగా బయటకు దెచ్చి సూటిగా అడిగినందుకు చాలా సంతోషము. మా నౌకలు సప్త

సముద్రాలలో తిరుగుచూ సరుకులు తెస్తూ, పంపుచూ ఉంటాయి. ఓరుగల్లు నుండి మధుర వరకూ గల దేశాన్ని యవనులు అశాంతిమయం చేశారు. ఇంతకుమునుపు ఈ భూభాగములో మా సరుకులు విరివిగా పంపిణీ అయ్యేవి. రేవులలో వర్తకము పూర్తిగా నిలిచి పోయింది. ఈ ఒక్క మధ్యాంధ్రములో మా వ్యాపారము మునుపటి వలె సాగిన ఇప్పుడు ఈ ధర్మ కార్యములో మేము పెట్టుపెట్టుబడి అంతా కూడ బదు లేక ఆరేండ్లలో మా చేతికి తిరిగి రావడమే కాకుండా లాభము కూడ వస్తుంది.

మీకు ఈ విషయములో సహాయము చేయుటలోని ఉద్దేశ్యము లాభదృష్టియే కాదు. ఈ అంధ్రదేశము మా జన్మభూమి. ఈ జన్మభూమిని తిరిగి యవన నిర్ముక్త మొనర్చి యథాస్థితికి తెచ్చుటలో మేము శక్తికొలది కృషి చేయాల్సి ఉంది. మీరంతా ఇంత వ్యయ ప్రయాసలతో, ప్రాణాలొడ్డి పోరాడు చున్నపుడు మా వంతూ మేము చేయడం ధర్మము కదా! మీరంతా ఏ లాభాన్ని ఆశించి ఈ ఉద్యమాన్ని నడుపు చున్నారు? మేము ఇంత మాత్రమైనా ఈ ఉద్యమంలో మీకు సహకారాన్ని ఇవ్వకుంటే, మాకున్న బిరుదములు వ్యర్థములు. మాకు అనేక కోట్ల విలువ చేసే సరుకులు దూరపు రేవులలో పడి ఉన్నవి. ఈ ధనములో కొంతైనా ధర్మోద్ధరణకు జరుగు కార్య క్రమములో ఉపయోగించినచో మాకు పుణ్యము లభించునుకదా! మా పరలోక సుఖము కొఱకు మేము పెట్టుచున్న పెట్టుబడి - పంచి కరువు అని - మీరు భావించినా, మాకు ఇబ్బంది లేదు."

శ్రేష్ఠి చెప్పిన ఈ మాటలు విని విస్పన సిగ్గుతో తలవంచుకొన్నాడు. శ్రేష్ఠిపై ఆయనకు గల గౌరవము రెట్టింపైంది. మల్లారెడ్డి వైపు తిరిగి

మల్లారెడ్డీ! భగవంతుడు ఈ అవచి దేవయ రూపమున మనకు సాక్షాత్కరించాడు. మన భాగ్యము పండినది. మనలో ఉన్న అను మానాలన్నింటినీ విడచి, ఈ మహ నీయుని ఉపదేశాలను శిరసా వహిద్దాం.

"శ్రేష్ఠీ! మిమ్ముులను అను మానించిన - మమ్ములను క్షమింపుడు" ఆ ఇర్వురూ అన్నారు.

అందుకు సంతసించిన అవచి దేవయ ప్రసన్న వదనముతో :-

మల్లారెడ్డీ!. ముందు ఈ మధ్యాంధ్ర దేశమునుండి తురుష్కులను వెడలగొట్టనిదే ఈ మీ ఉద్యమము సఫలము కాదు. నాకు తెలుసు. పెన్నకు ఉత్తరమునుండి కృష్ణకు దక్షిణ భాగము వరకూ, గుండ్లకమ్మనదికి ఇరువైపులా, తూర్పు సముద్రము నుండి పశ్చిమమున అహోబిలము వరకూ గల అంధ్ర భూమిని యవనుల భారీ నుండి కాపాడుటను మీ చిన్నన్న వేమారెడ్డి తన భుజ స్కంధాలపై వేసుకొన్నాడు.

ఇటువంటి ప్రయత్నాలు ఇతర ప్రాంతాల్లో కూడ కొందరు సాగిస్తున్నారు. ఇందుకు మీరు ముమ్ముందు మోటుపల్లి రేవుని పట్టుకోవాలి. ఆ రేవు సమస్త సౌకర్యములూ కలది. ఆ రేవును మీరు స్వాధీనము చేసుకొన్నచో మా నౌకల సాయమున దానిని రక్షించు కొనుట బహుసులభము. ఆ రేవు మీ స్వాధీనములో ఉన్నచో మీకు కావలసిన సాధనము లన్నింటినీ మేము అందించుటకు చాలా వీలుగా ఉంటుంది. అందువల్ల మోటుపల్లిని పట్టుకొను కార్యమును మీ భుజ స్కంధాలపై ఉంచితిమి. ఆరునెలలో ఇది జరుగ వలెను. (ఇంకా వుంది)



ఆడిటర్ వృత్తికే అలంకారం

శ్రీ సి.కె. సంపత్ కుమార్

- శ్రీ పి. లక్ష్మీకాంతం శ్రేష్ఠి, సంపాదకులు.

ఆదాయపు పన్ను చట్ట స్వరూపాన్ని - అందలి సూక్ష్మాంశాల్ని, సరళమైన తెలుగులో వైశ్య ప్రబోధినీ పాఠకులకు గత ఇరవై ఏండ్లుగా అందిస్తున్న శ్రీ సంపత్ కుమార్ గారు ఆంధ్రప్రదేశ్‌లో అతి ప్రసిద్ధులైన సి.ఎ. (Chartered Accountant)లలో ఒకరు. వృత్తిని అతి పవిత్రమైందిగా భావించడము లోనూ, ఆ వృత్తికి తగిన న్యాయాన్ని, సార్థకతనూ కలిగించుటలోనూ వీరికి వీరే సాటి. విద్యుక్తధర్మ నిర్వహణలో నిక్కచ్చిగా, నిర్మొహమాటంగా వ్యవహరించే వీరు 'అవినీతి' పద్ధతులకు చోటివ్వరు. 'అసెసీ'లను సాధ్యమైనంత ఎక్కువ శాసనబద్ధంగా వ్యవహరించేలా చేయాలి అనేది వీరి లక్ష్యము. తన ఈ లక్ష్యానికి భంగం కలిగించే పద్ధతులను వీరు అంగీకరించరు. అందుకే వీరు తన ప్రతిభకూ, ప్రతిష్టకూ తగినంతగా సంపాదించలేక పోయారు. కడప లోని వీరి కార్యాలయాన్నీ, నివాస భవనాన్నీ చూచిన వారికి ఈ విషయం కొట్టవచ్చినట్లు కన్పిస్తుంది. అందుకే అసెసీలకూ, ఆదాయపు పన్ను అధికారులకూ సంపత్ కుమార్ గారు అత్యంత గౌరవనీయులు. తనను సంపూర్ణంగా నమ్మి తన వద్దకు వచ్చిన అసెసీలకు ఎటువంటి అన్యాయమూ జరుగకుండా చూడాలన్న తపన, దీక్ష గల వారు శ్రీ సంపత్. "ప్రారబ్ధమెంతో, ప్రాప్తమూ అంతే" అనే ఆర్యోక్తికి నిబద్ధులైన వీరు భగవంతుడు తనకు ప్రసాదించిన దానికే తృప్తిపడ్డారు. అక్రమ పద్ధతులను అనుసరించరు.

సంపత్ కుమార్ గారు జన్మించిన భవనము పూర్వము సి.పి. బ్రౌను దొర గారిది. చదువుల తల్లి బంగారు గజ్జెలతో నాట్యం చేసిన భవనము ఇది. 19.8.1820న కడప కలెక్టర్ సహాయాధికారిగా బ్రౌను తన ఉద్యోగ జీవితాన్ని కడపలోనే ప్రారంభించాడు. అప్పుడే దొర గారు ఈ భవనాన్నీ, దానికి అనుబంధంగా ఉన్న తోటనూ కొన్నారు. పదిహేను మందికి పైగా కవి, పండితులు బ్రౌను దొరగారి స్వధనంతో పోషణను పొంది తెలుగులోని పలు గ్రంథాలను సంస్కరించు కృషికి చోటిచ్చిన ఈ సాహిత్య కర్మాగారాన్ని సంపత్ కుమార్ గారి తండ్రి ఆ తరువాత కొన్నారు.

"నేను పుట్టిన ఈ భవనములో శారదాదేవి తిరుగుచున్నపుడు కలిగే చిఱు గజ్జెల సవ్వడిని నేను విన్నాను" అని అప్పుడప్పుడు వీరు చెప్తూ ఉంటారు. అందుకే బ్రౌను దొర గారి స్మృతులు ఈ ప్రాంతం వాసులలో చెఱిగిపోకుండా ఉండాలన్న మహోన్నత ధ్యేయముతో ఈ భవనము, ఖాళీ స్థలం కలిసి 20 సెంట్లకు పైగా గల దానిని శ్రీ సంపత్ గారు తమ తల్లితండ్రుల జ్ఞాపకార్థంగా బ్రౌను గ్రంథాలయ భవన నిర్మాణానికి ఉచితంగా ఇచ్చారు. అంతటితో సంతృప్తి పడక ఆ ట్రస్టు అధ్యక్ష భారాన్ని కూడ తానే స్వీకరించి, గ్రంథాలయ భవనము కడు రమణీయంగా, మనోహరంగా నిర్మాణమగుటకు పట్టుదలతో శ్రమించారు. సాహితీ మూర్తులు శ్రీ జానమద్ది హనుమచ్ఛాస్త్రి గారు నిరంతరంగా శ్రమించి వీరికి సహకరించి, వీరి ఆలోచనలు భవన రూపములో సాక్షాత్కరించుటకు ప్రశంసనీయంగా సహకరించారు. సాహిత్య పరిశోధకులకు తమ పరిశోధనకు కావలసిన వేలాది గ్రంథాలు గల ఈ గ్రంథాలయ భవనం కేంద్రంగా ఒక సాహిత్య అధ్యయన శాఖను తెలుగు విశ్వవిద్యాలయం వారు త్వరలో ప్రారంభించ నున్నారు.

1941వ సంవత్సరం నవంబరు నెల 3వ తేదీన వీరు జన్మించారు. యశః కాయులైన శ్రీమతి వెంకట లక్ష్మమ్మ, శ్రీ కృష్ణస్వామి గారలు వీరి తల్లి దండ్రులు. శ్రీ కృష్ణస్వామి గారు కడప జిల్లాలోనే మొట్టమొదటి 'ఆడిటర్'. సంపత్ కుమార్ గారు 1961లో శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం నుండి బి.కాం., పట్టాను పుచ్చుకొన్నారు. ఎల్.ఎల్.బి. డిగ్రీని, చార్టెడ్ అకౌంటెంట్ సర్టిఫికెట్లు రెండింటినీ వీరు 1966లో సంపాదించారు. కడప పట్టణములోనే కాక కడప జిల్లాలోనే మొట్టమొదటి చార్టెడ్ అకౌంటెంట్ (సి.ఎ.) శ్రీ సంపత్ కుమార్ గారు.

సంపత్ కుమార్ గారు కేవలము చార్టెడ్ అకౌంటెంటే కాదు. కడప జిల్లా పట్టణ ప్రముఖుల్లో ఒకరు. గత (ఆగస్టు) నెల 14వ తేదీన ఘనంగా రజతోత్సవాన్ని జరుపుకొన్న కడప డిస్ట్రిక్టు చేంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ స్థాపకులు. 1971లో ఈ సంస్థను వీరు స్థాపించారు. అప్పటినుండి దాదాపు 24 సంవత్సరాలు ఈ సంస్థకు అధ్యక్షులుగా ఉండి ఈ సంస్థకు తగిన గుర్తింపునూ, సార్థకతనూ సంపాదించి పెట్టారు.

1966 నుండీ కడప డిస్ట్రిక్టు చార్టెడ్ అకౌంటెంట్స్ అసోసియేషన్ ప్రసిడెంటుగా ఉంటున్న వీరు ఆల్ ఇండియా రేడియో కన్సల్టేటివ్ కమిటి, హైదరాబాద్‌కూ, కడపలోని శ్రీ కోటిరెడ్డి శ్రీమతి రామసుబ్బమ్మ ఉమెన్స్ కాలేజీ కమిటీకి మెంబరుగా ఉంటున్నారు. ఒంటిమిట్టలోని శ్రీ కోదండ రామాలయములో 'నిత్యపూజానిధిని' ఏర్పాటు చేయుటకు కారణభూతులై ఆ నిధి సభ్యులుగా వీరు ఇప్పటికీ

కొనసాగుచున్నారు.

జోనల్ రైల్వే యూజర్స్ కమిటీ ఆఫ్ సౌత్ సెంట్రల్ రైల్వే మెంబరుగా 4 సంవత్సరాలు, డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటి మెంబరుగా 8 సంవత్సరాలు ఉండిన శ్రీ సంపత్ గారు నేషనల్ రైల్వే రిఫార్మర్స్ కమిటి, సికింద్రాబాద్‌లోని 'రైల్ భవన్'లో ఏర్పాటు చేసిన సమావేశములో పాల్గొని ప్రయోజనాత్మకమైన అనేక సూచనలు చేశారు. హెచ్.సి. షరీన్ గారు చైర్మన్‌గా ఉన్న సమయములో జరిగిన ఈ సమావేశములో పాల్గొన్న సంపత్‌కుమార్ గారు చేసిన సూచనల కార్యరూపమే రైల్వే గేట్ల ముందు ఇప్పుడు మనకు కన్పిస్తున్న వేగనిరోధకాలు (స్పీడ్ బ్రేకర్లు).

కడప డిస్ట్రిక్టు ఇండస్ట్రీస్ అడ్వయిజరీ కమిటి, కడప డిస్ట్రిక్టు క్రెడిట్ కన్సల్టేటివ్ కమిటీ, కడప డిస్ట్రిక్టు సివిల్ సప్లయిస్ అడ్వయిజర్స్ కమిటీ, కడప డిస్ట్రిక్టు డ్రగ్ అడ్వయిజరీ కమిటీలలో మెంబరుగా ఉండి వీరు ఆ కమిటీలకు సంబంధించిన ప్రభుత్వ శాఖలు ప్రశంసనీయంగా పనిచేయుటకు పలు సూచనలు చేశారు.

1989లో సంపత్ గారు అంతర్జాతీయ సేవా సంస్థ లైన్స్ క్లబ్బు, కడపకు అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. కార్డియాలజీ వైద్య విభాగం వారిచే లంగ్స్ టెస్టును మొట్టమొదట కడప జిల్లాలో జరిపించింది వీరే. యర్రగుంట్ల ప్రాంతములోని సిమెంట్ ఫ్యాక్టరీలలోనూ, పరిసర గ్రామాలలోను పనిచేస్తున్న కార్మికుల ఊపిరితిత్తుల రోగాలకు సంబంధించిన పరీక్షలను అమెరికా దేశం నుండీ తెప్పించిన అత్యంత ఆధునికమైన పరికరాలతో తమ కడప లైన్సు క్లబ్బు ద్వారా జరిపించిన వీరు అందుకు సంబంధించిన ఒక వివరణాత్మకమైన నివేదికను తయారు చేసి భారత ప్రభుత్వానికి పంపించారు. నేత్ర చికిత్స, కుటుంబ నియంత్రణా శిబిరాలను కూడ వీరు తమ హయాములో కడప లైన్సు క్లబ్బు ద్వారా నిర్వహించారు. వీరు అధ్యక్షులుగా ఉన్న సంవత్సర కాలములో కడప లైన్సు క్లబ్బు వారు నిర్వహించిన సేవా కార్యక్రమాలను గుర్తించిన యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్బు ప్రెసిడెంట్ నూటికి నూరు శాతము అవార్డులు ఇచ్చి, కడప లైన్సు క్లబ్బు కృషిని ప్రశంసించారు.

కడపలోని "శ్రీ గణపతి సచ్చిదానంద ట్రస్టు"కు ఎగ్జిక్యూటివ్ ట్రస్టీగా ఉంటూ శ్రీ సంపత్ గారు, ఆ ట్రస్టు తరపున శ్రీ దత్తాత్రేయస్వామి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీ రాజ రాజేశ్వరీ దేవి ఆలయాలను సుందరంగా నిర్మించారు. ముచ్చటగా నున్న ఈ మూడు ఆలయాలూ, ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి నిత్య పూజానిధి యేర్పాటూ శ్రీ సంపత్ కుమార్ గారి లోని పారమార్థిక చింతనకు బలమైన

సాక్ష్యాలైతే, కడప లైన్సు క్లబ్బు అధ్యక్షులుగా వీరు నిర్వహించిన సేవా కార్యక్రమాలు వీరిలోని సామాజిక సేవా తత్పరతకు చక్కని నిదర్శనాలు.

వృత్తిపరమైన ప్రయోజనము కొరకు శ్రీ సంపత్ గారు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, ఇంగ్లాండు, ఫ్రాన్సు, కెనడా, వెస్టు జర్మని, ఇటలీ, స్విట్జర్లాండు, జపాను, థాయ్‌లాండ్, హాంగ్‌కాంగ్, లెబనాన్ దేశాలలో పర్యటించారు.

రజతోత్సవాన్ని ఘనంగా జరుపుకొంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని "కడప డిస్ట్రిక్టు చేంబర్ ఆఫ్ కామర్సు అండ్ ఇండస్ట్రీస్" ఏర్పాటుకు వీరు చేసిన కృషికి కృతజ్ఞతాసూచకంగా 11.8.1996వ తేదీన కడప డిస్ట్రిక్టు చేంబర్ ఆఫ్ కామర్సు అండ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ వారు కడప లోని అష్టలక్ష్మి కల్యాణ మంటపములో జరిగిన తమ రజతోత్సవ సభలో శ్రీ సంపత్ గారిని ఘనంగా సన్మానించి, వీరు చేసిన సేవా కార్యాలనూ, చేంబర్ అభివృద్ధికి చేసిన కృషినీ ప్రశంసించారు.

రాముని చేరిన రఘురాముడు

గ్రంధే రఘురామగుప్త గారు - వీరి పేరు తెలియని వారు చాలా తక్కువగా ఉంటారు. గుప్త గారు విలక్షణమైన వ్యక్తి. మూర్తీభవించిన కళా స్వరూపము. వ్యాయామ విద్యలో నిపుణులు. జ్యోతిష శాస్త్రములో ప్రవీణులు. ఆయుర్వేద వైద్యములో సిద్ధ హస్తులు. సంగీత కళకు నిధి. కవులు, పండితులు. గుప్త గారిని దగ్గరగా వెళ్ళి పరిశీలించిన వారికి మాత్రమే ఇవి తెలుస్తాయి. గుప్త గారితో మాట్లాడుచూ ఉంటే ఈయనకు తెలియనిది ఏదైనా ఉందా? అనే సందేహము నాకు అనేక సార్లు కలిగింది. ఒక రకంగా చెప్పాలంటే అయన పూర్ణ పురుషులు. ధైర్యమూ సాహసమూ గుప్త గారికి తరగని ఆస్తి. ఇన్నింటా తనదంటూ ఒక ముద్రను వేసుకొన్న ఈ రఘురాముడు 31.7.1996న



శ్రీరామచంద్రునిలో ఐక్యమయ్యారు. వీరి ఈ స్వర్గారోహణ ఈతరం వైశ్యులకు తీరని లోటు.

ఆజానుబాహువు. కండలు తిరిగిన శరీరము. తపలా వాయిస్తూంటే - ఆ లయకు అనుగుణ్యంగా అయన తన మేని లోని కండరాలను కదిలించే వాడట. అట ఏమిటి? అయన నాకే చూపించాడు. అయితే ఇది ఇరవై ఐదు సంవత్సరాల వాడు.

గుప్త గారు గద్వాల ఆస్థానములో

జ్యోతిష పండితులుగా ఉండినారు. ఆ తరువాత - ఆయుర్వేద చికిత్సా విధానములో నిష్ణాతులై - ఇప్పటి ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం వచ్చి స్థిర పడ్డారు. ఆయుర్వేదౌషధాలను స్వయంగా తయారు చేసి వాటికి 'అమరజ్యోతి ప్రాడక్ట్సు' అని పేరు పెట్టారు. తన చికిత్స అందరికి అందుబాటులో ఉండాలని పర్యటనలు ఖరారు చేసుకొని, ఆ ప్రకారం వెళ్ళి రోగులకు వైద్య సేవలు అందించారు.

గతములో - ఆర్యవైశ్య సభలు - ఆర్యవైశ్య మహాసభ - ఆర్యవైశ్య యువజన మహాసభ - ఆర్యవైశ్య వ్యాయామ సభ - ఆర్యవైశ్య మహిళా సభ - ఆర్యవైశ్య కవి - పండిత సభ - ఇలా ఒకే పట్టణములో రెండు మూడు రోజులుగా జరిగేవి. స్వర్గీయ గుప్త గారు అనేక సార్లు ఆర్యవైశ్య వ్యాయామ సభకు అధ్యక్షులుగా వ్యవహరించారు. ఆర్యవైశ్య మహాసభలు విజయవంత మయ్యేందుకు జరుగు కృషిలో పలు సార్లు ప్రముఖ పాత్ర వహించారు.

మంత్ర - యంత్ర విషయాలలో గుప్త గారికి మంచి అభి నివేశం ఉంది. మణిభద్రము అని - ఒక మంత్రం ఉంది. బహుశా ఇది - క్షుద్ర మంత్రం కావచ్చు. ఈ మంత్రాన్ని చాలా రోజులు గుప్త గారు జపించారు. ఏదో పొరబాటు జరిగి అది గుప్త గారికి ఎదురు తిరిగిందట. ఆ తరువాత ఆయన అందుకు విరుగుడుగా మరో మంత్రాన్ని జపించారు. గుప్త గారికి మంత్ర జపము - ఉపాసనల మీద గల ఆసక్తికి నిదర్శనంగా ఈ మాటలు ఇక్కడ చెప్పాను.

గుప్త గారి గృహములో ప్రతి దినమూ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము జరిగేది. ఇందుకు ఒక పురోహితుడు ప్రత్యేకంగా ఉండేవారు.

గుప్త గారొక సారి - దాదాపు ముప్పై సంవత్సరాల క్రితం కావచ్చు. మార్కాపురం పురపాలక సంఘానికి అధ్యక్షులుగా పోటీ చేశారు. ఆ సందర్భంగా తన్ను బలపరచు సభ్యుల (కౌన్సిలర్స్)ను తన ఇంటిమీదే ఉంచుకొని, స్వయంగా తుపాకీ పట్టుకొని - కాపలా కాశారు. గుప్త గారి ధైర్యానికి ఇదొక ఉదాహరణ మాత్రమే. గుప్త గారి వలె పలు రకాల విద్యలో ప్రతిభ గల వ్యక్తులు అరుదుగా పుట్టారు.

శ్రీ లక్ష్మీనృసింహా సోమయాజి వైశ్య సమాజానికి నూతన కార్య వర్గం

మచిలీపట్నములోని పై సమాజం సర్వసభ్య సమావేశం 11.8.1996న జరుగ క్రింది వారలు నూతన కార్యవర్గ సభ్యులుగా 1996-98 సంవత్సరాలకు ఎన్నికయ్యారు. అధ్యక్షులు శ్రీ జి.వి. గున్నయ్య శ్రేష్ఠి, ఉపాధ్యక్షులు శ్రీ శిర్విశెట్టి సత్యనారాయణ, కార్యదర్శులు శ్రీ గుడివాడ రామచంద్రా రావు, శ్రీ మాజేటి వెంకట సీతాపతి, సహాయ కార్యదర్శి శ్రీ పువ్వాడ సంపత్ కుమార్, లైబ్రరి సెక్రటరీలు శ్రీ తాడేపల్లి హర గోపాల్, శ్రీ కొత్త గుండు రమేశ్.

వైశ్యప్రభోధిని - క్యాలెండరు

(1996 సెప్టెంబరు 21 నుండీ 1996 అక్టోబరు 20 వరకు)

ఆదివారము		22	29	6	13	20
సోమవారము		23	30	7	14	
మంగళవారము		24	అక్టోబరు 1	8	15	
బుధవారము		25	2	9	16	
గురువారము		26	3	10	17	
శుక్రవారము		27	4	11	18	
శనివారము	21	28	5	12	19	

సెప్టెంబరు 26 :- హస్త కార్తె రాక - ఉ. 10.14.

సెప్టెంబరు 27 :- మహాలయ పక్ష (పితృపక్షతర్పణ) ఆరంభం.

సెప్టెంబరు 30 :- పదవీ విరమణ చేయు ఉద్యోగులకు 1996 ఆగస్టు నెల్లో చెల్లించిన జీతము ఆ జీతములో తగ్గించి పట్టుకొన్న ఆదాయపు పన్ను వివరాలను తెలుపు స్టేట్‌మెంటును అందుకు సంబంధించిన ఆదాయపు పన్ను అధికారికి చేర్చుటకు చివరి తేది.

సెప్టెంబరు 30 :- 1996 ఆగస్టు నెల జీతములపై పట్టుకొన్న ఆదాయపు పన్ను వివరాలను తెలుపు 23వ నెంబరు ఫారమును అందుకు సంబంధించిన ఆదాయపు పన్ను అధికారికి చేర్చుటకు ఆఖరు తేది.

అక్టోబరు 2 :- గాంధీ జయంతి - జాతీయ సెలవు దినము. దుకాణాలు - సంస్థలు, కర్మాగారాలు సంస్థలలో పనిచేయు ఉద్యోగులకు జీతముతో కూడిన సెలవు దినము.

అక్టోబరు 10 :- చిత్తకార్తె రాక - రా. 10.36.

అక్టోబరు 12 :- మహాలయ అమావాస్య - పాక్షిక సూర్య గ్రహణం (కనిపించదు)

అక్టోబరు 13 :- శరన్నవరాత్రారంభం - కలశ స్థాపన.

అక్టోబరు 15 :- చెక్కు ద్వారా అమ్మకం పన్నును చెల్లించు వర్తకులు చెక్కుతో బాటు A-2 రిటర్నును అందుకు సంబంధించిన అమ్మకంపన్ను శాఖాధికారికి చేర్చుటకు ఆఖరు రోజు.

అక్టోబరు 20 :- A-2 రిటర్నును చలానాతో బాటు అందుకు సంబంధించిన అమ్మకం పన్ను శాఖాధికారికి చేర్చుటకు చివరి తేది.

అక్టోబరు 20 :- దుర్గాష్టమి - మహర్నవమి.

గమనిక :- అక్టోబరు 21 :- విజయదశమి - శమీపూజ.

22, 29, 6, 13, 20 ఆదివారాలు

నన్ను మీ టేబులుపై ఉంచుకోండి. ఈ నెల అంతా మీకు కర్తవ్యాన్ని గుర్తు చేస్తుంటాను.

శ్రీశైలక్షేత్ర నగర ఆల్ ఇండియా ఆర్యవైశ్య అన్నసత్ర సంఘం, శ్రీశైలము.

(రిజిష్టర్డు నెం. 25/1960 కర్నూల్)

టెలిగ్రాం అన్ని చోట్లా "VASAVI", తిరుమలలో "KANYAKAMBA"
టెలిఫోన్ నెం. : మార్కాపురం : 22740, 22004
శ్రీశైలం : 87140, 87114
పుట్టపర్తి : 87240, 87440, తిరుమల : 77682

వైశ్యయాత్రీకులకు విజ్ఞప్తి

పై సంఘము ద్వారా నాలుగు క్షేత్రములలో సత్రములు కట్టించి అన్ని రకములైన వసతులు ఏర్పాటు చేసి, శాశ్వతముగా, ఉచిత వసతి, నిత్య భోజనములు ఏర్పాటు చేయులాగున తీర్మానించినాము.

1. వాసవీ సత్రం, శ్రీశైలం :- 150 టాయిలెట్ ఫర్నిచర్ కలిగిన రూములు, తయారుచేసి 25-12-62 నుండి నిత్యభోజనములు ఏర్పాటు చేసినాము. ప్రతి సం॥లో 2 లక్షల మంది వైశ్యులు ఉచిత వసతి, భోజన సౌకర్యములు అనుభవించుచున్నారు. ఇందులకై విరాళములు రూ.1116.00లు శాశ్వత సభ్యత్వం. ఇందుకు వచ్చు వడ్డీ మాత్రం అన్నదానమునకు ఖర్చు చేయబడును. దాత ఫోటో, పేరు వేయబడును. దాత కోరిన రోజు భోజన ఉభయం జరుపబడును. రు.100000-00 సమర్పించిన శాశ్వత అన్నదాతగా ప్రకటించ బడును. సం॥లో ఒక నెల దాతకు రూము కేటాయించబడును.

   30×10 రూము రూ.30,000/-, 15×9 రూముకు రూ.25,000/- అగును. రూము విరాళంయిచ్చిన దాతకు సం॥లో 30 రోజులు ఇవ్వబడును. దాత ఫోటో, పేరు రూములో వేయబడును.

2. వాసవీ నివాస్, పుట్టపర్తి : 2 ఎకరంల స్థలములో నిర్మాణం చురుకుగా సాగుచున్నది. 100 రూములు తయారై యాత్రికులకు ఉచితంగా ఇచ్చు చున్నాము. 16.11.95 నుండి నిత్య భోజనములు ఏర్పాటు చేసినాము. స్థాపకులు శాశ్వత సభ్యత్వం రూ.2116.00 వారి పేరు, ఫోటో కూడా సత్రములో వేయించబడుతుంది. రూ.1,00,000 యిచ్చిన యెడల వారి పేరుతో 30×15 రూమ్ నిర్మించబడుతుంది. దాత ఫోటో, పేరు రూములో వేయబడును. దాతకు 60 రోజులు రూము యివ్వబడును.

అన్నదానమునకు 1. రు.100000-00 సమర్పించిన శాశ్వత అన్నదాతగా ప్రకటించ బడును. సం॥లో ఒక నెల రూము కేటాయించబడును. 2. రు.2501-00 సమర్పించిన సం॥లో ఒక పర్వదినం రోజున అన్నదానం దాత పేరుతో జరుపబడును. 3. రు.1251-00 సమర్పించిన సం॥లో ఒక పర్వదినం కాని రోజున దాత పేరుతో అన్నదానం జరుపబడును.

3. వాసవీ భవన్, తిరుమల : తిరుమలలో నిర్మించనున్న నాలుగు అంతస్తుల భవనములో రెండు హాల్సు 50×100 అడుగులవి (ఒక సెల్లరు, ఒక గ్రౌండు). సదరు హాల్సుకు ఈ క్రింది విధంగా డొనేషన్లు స్వీకరించబడును.

హాల్సు డోనార్సు : 50×12 అడుగుల ఒక అంకణము హాలుకు లక్ష రూపాయలు విరాళము నొసగు దాతలకు రూము డోనార్లు మాదిరిగా పరిగణించి సంవత్సరములో 30 రోజులు యివ్వబడును 14 అంకణములు పరిమితం.

రు.2116-00 సమర్పించిన వారికి వంశపారపర్యంతం సభ్యత్వం ఉండును.

అన్నదానమునకు రు.100000-00 సమర్పించిన యెడల శాశ్వత అన్నదాతగా ప్రకటించబడును.

అన్నదానమునకు రు.10116-00 సమర్పించిన పర్వ దినం రోజునను, రు.6116-00 సమర్పించిన పర్వ దినం కాని రోజున సం॥లో ఒక రోజు జరుపబడును.

4. వాసవీ నిలయం ఉప్పుటూరు యతిరాజులచెట్టి ట్రస్టు, కొత్త వీధి, తిరుపతి.

తిరుపతిలో మా సంఘం ద్వారా పై పేరుతో సత్రం కట్టుకొనుటకుగాను మద్రాసు ఉప్పుటూరు యతిరాజులచెట్టి ట్రస్టు వారు తిరుపతి కొత్తవీధిలో షుమారు 7 వేలు చ॥ అ॥ గల పాత భవనమును ఉచితంగా సమర్పించినారు. ఈ పాత భవనం పునః నిర్మాణమునకు 4.10.95 ఉదయం గం॥ 9-21 ని॥లకు శంఖుస్థాపన, అదే రోజు ఉదయం గం॥ 9-47 ని॥లకు నిత్యాన్న సత్రంనకు అగ్నిప్రతిష్ఠాపన జరిగినది. భోజనహాలు నిర్మాణం.చేసి, పైనన్ని అంతస్తులు కట్టి అధునాతనమైన రూములు తయారుచేసి యాత్రీకుల సౌకర్యార్థం చేయుటకు ప్రయత్నం జరుగుచున్నది. అందుకొరకై ఈ క్రింది విధముగా దాతలు విరాళములు సమర్పించకోర్తాము. 4.10.95 నుండి నిత్య భోజనములు, వసతులు ఏర్పాటు చేసినాము. వైశ్య యాత్రీకులు ఉపయోగించుకొన కోర్తాము.

తిరుపతి వసతి సత్రమునకు విరాళములు

రూ.60000/-లు రూముకు సమర్పించిన దాతలకు సంవత్సరమునకు 30 రోజులు రూము రిజర్వేషన్ చేయబడును. ఫోటో వేసి, నాపరాయి పైన వారి పేరు చెక్కించబడును.

రూ.10000/-లు సమర్పించినవారికి వంశపారంపర్యంతం సభ్యత్వము కలదు. సంవత్సరమునకు 10 రోజులు రూము రిజర్వు చేయబడును. ఫోటో వేసి నాపరాయి పైన పేరు చెక్కించబడును. (400 మంది వరకు పరిమితం).

రూ.5000/-లు సమర్పించినవారికి వంశపారంపర్యంతం సభ్యత్వము కలదు. సంవత్సరమునకు 5 రోజులు-రూము రిజర్వు చేసి వీరి పేరు నాపరాయిపైన చెక్కించి బిగించబడును. (400 మంది వరకు పరిమితం).

రూ.2116/-లు సమర్పించినవారికి వంశపారంపర్యంతం సభ్యత్వము కలదు. వీరి ఫోటో మరియు బోర్డు వేయబడును.

రూ.1116/-లు సమర్పించినవారికి వంశపారంపర్యంతం సభ్యత్వము కలదు. వీరి పేరు నాపరాయిపై చెక్కించబడును.

నిత్య అన్నసత్రమునకు గాను రు.2501/-లు సమర్పించిన యెడల వంశపారం పర్యంతం సభ్యత్వము, పర్వదినం రోజున అన్న సంతర్పణ ఉభయం జరుపబడును. వారి ఫోటో వేయబడును. రు.1251/-లు సమర్పించిన పర్వదినం కాని రోజులలో ఉభయం జరుప బడును. పై యిద్దరికి వంశపారంపర్యంతం సభ్యత్వం కలదు. రు. 100000-00 సమర్పించిన శాశ్వత అన్నదాతగా ప్రకటించబడును. వీరికి సం॥లో 30 రోజులు రూము కేటాయించబడును.

5. వాసవీ ఆర్యవైశ్య బీద విద్యార్థి నిధి

మన సంఘము ద్వారా నిరుపేద వైశ్యుల విద్యాభివృద్ధి నిమిత్తం మూల ధనం ఏర్పాటు చేసి అందులకు రాబడు వడ్డీని EAMCETలో పాసైన నిరుపేద వైశ్యుల అప్లికేషన్లు తీసుకొని అందులో విద్యార్హతలు ఎక్కువ గల వారికి సహాయము చేయులాగున తీర్మానించినాము.

ఒక వైశ్యుడు మరొక వైశ్యునకు డైరెక్టుగా సహాయం చేసి బాగుపరచే విధానం శూన్యంగా యున్న ఈ సమయంలో ఒక నిరుపేద విద్యార్థిని చదివించి ఉత్తీర్ణుడిని చేస్తే ఆ బీద విద్యార్థి ఇతరులకు సహాయము చేయకున్నా అతని సంతతికి అనగా కొడుకులు మనుమలు వరుసగా చదివించుకొని బాగుపడుదురుగదా! అలా సహాయము జరుగకున్న ఆ బీద విద్యార్థి చదువు లేక అతని వంశ మంతయు నిరుపేద లౌతారుగదా. కాబట్టి ఈ పద్ధతి పూర్తిగా సాగి నిరుపేదలు చదివితే కొన్ని సంవత్సరములకైన మన వైశ్యులు విద్యావంతులై గవర్నమెంటులోనో, ప్రవేటు సంస్థల్లోనో, వ్యాపారంలోనో, ఇండస్ట్రీస్ ద్వారానో అభివృద్ధి చెందగలరు. కాన సర్వేశ్వరుడు తమకు కలుగ జేసిన ధనములో ఈ క్రింది విధంగా విరాళముల

వాసంగ్ ప్రాప్తిను.

ఒక లక్షరూపాయలు సమర్పించిన వారి ఫోటో శ్రీశైలం, పుట్టపర్తి, తిరుపతి సత్రములలో వేయబడును. వారి పేరు నాపరాయి పైన మూడు సత్రములలో వ్రాయబడును. వీరికి వంశపారంపర్య సభ్యత్వం కలదు. వీరికి సంవత్సరములో 25 రోజులు ప్రకారం మూడు సత్రములలో రూము కేటాయించబడును.

రు.10116.00 సమర్పించినవారు మహారాజ పోషకులు. యీ సంఘమున వంశపారంపర్య సభ్యులు. వీరి ఫోటో పై మూడు సత్రములలో వేయబడును. వీరి పేరు కూడా మూడు సత్రములలో నాపరాయి పైన చెక్కించబడును.

రు.5116.00 సమర్పించిన రాజపోషకులు. వీరికి వంశ పారంపర్యంతం సభ్యత్వం కలదు. వీరి ఫోటో పై మూడు సత్రములలో రెండు చోట్ల వేయబడును. వీరి పేర్లు అదే రెండు సత్రాలలో నాపరాయిపైన చెక్కబడును.

రు.2116.00 సమర్పించిన వారు పోషకులు. వీరికి వంశపారంపర్య సభ్యత్వం. వీరి ఫోటో పై మూడు సత్రములలో ఒక సత్రములో వేయబడును. వీరి పేరు నాపరాయి పైన అదే సత్రములో వ్రాయబడును.

రు.1116.00 సమర్పించిన వారు సభ్యులు. వీరికి వంశ పారంపర్య సభ్యత్వం కలదు. వీరి పేరు పై మూడు సత్రములలో ఒక సత్రములో నాపరాయిపైన వ్రాయబడును.

పై ధనమునకు వచ్చిన వడ్డీ EAMCET లో పాసై ఇంజనీరింగ్, మేడికల్ సీటు వచ్చిన నిరుపేద వైశ్య విద్యార్థులలో మెరిట్ కల వారికి పంచబడును.

6. శ్రీ వాసవీ అష్టోత్తర శతహోమగుండ క్రతువు 16.11.95 నుండి 24.11.95 వరకు పుట్టపర్తిలో జరిపించినాము. 1996వ సంవత్సరములో క్రతువు ఎక్కడ జరుపునదీ జరుగబోవు కార్యవర్గ సమావేశములో నిర్ణయిస్తాము.

—: ప్రత్యేక ఉత్తర ప్రత్యుత్తరములకు :—

మూర్తి వెంకటేశ్వర్లు,

వాసవీ సత్ర సముదాయం, కార్యదర్శి కార్యాలయం,

మార్కాపురం – 523 316. ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

N.B :- పై సత్రముల పేరుతో – D.D. లు కాని, చెక్కులుకాని ఆయా సత్రములకు పంపకోర్తాము లేదా మార్కాపురం అడ్రసుకైనా పంపవలెను. ఎవరు అడిగినను డబ్బు యివ్వవద్దు. కొంతమంది దొంగలు డబ్బు వసూలు చేయుచున్నారు. గ్రహించకోర్తాము.

'నందారం' ఇక లేడు

విజ్ఞులు, సాంప్రదాయజ్ఞులు, సౌజన్య శీలురు, శాసనసభ్యులూ శ్రీ నందారం వెంకటయ్య గారు గత నెల్లో స్వర్గాస్తులంక రించారు. వెంకటయ్య గారి మంచితనాన్నీ ప్రజలకు సేవ చేయుటలో గల ఉత్సాహాన్నీ గమనించిన వారలకు ఈ వార్త ఆందోళన కల్గిస్తుంది. వెంకటయ్య గారు నిరాడంబరులు - కపటం లేని వారు. 1994 డిశంబరు 5వ తేదీన ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరిగిన ఎన్నికల్లో మహబూబ్ నగర్ జిల్లా కొడంగలు నియోజక వర్గము నుండీ తెలుగుదేశం పతాకం క్రింద పోటీ చేసి 16,433 ఓట్ల తేడాతో తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గురునాథ రెడ్డిపై విజయాన్ని సాధించారు.

'పదవి ఉన్నా లేకున్నా నియోజక వర్గ ప్రజలను విస్మరించక, తనవల్ల కాగలిగినంత మంచి పనినీ మా వెంకటయ్య గారు చేసి పెట్టారు' - అను కీర్తి సంపాదించు కొన్న స్వర్గీయ వెంకటయ్య గారు 1972లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసి విజయాన్ని సాధించి, ప్రప్రథమంగా శాసన సభలో అడుగు పెట్టారు. ఇందిరా గాంధీ ప్రభంజనం ప్రచండంగా వీస్తున్న రోజులవి. ఆ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన నందారం, ఆ ప్రభంజనానికి గుండె దిటవుతో ఎదురు నిలిచి అత్యధిక



మెజారిటీతో విజయాన్ని సాధించారు. 1972 నుండీ 1978 వరకూ కొడంగల్ నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉండి, వారి అభివృద్ధికి గణనీయమైన కృషి చేశారు. ప్రజల సమస్యల విషయములో శ్రీ వెంకటయ్య గారు చూపించిన ఆసక్తి, శ్రద్ధ, పట్టుదలలను గుర్తించిన అప్పటి పలువురు ఉన్నతాధికారులు 'వెంకటయ్య గారిది భల్లూకపు పట్టు' అనేవారు.

భారతీయ సాంప్రదాయాలకు ఆయన ప్రత్యక్ష సాక్ష్యం. కేవలం కట్టు బొట్టులోనే కాక మాటల్లో కూడ సాంప్రదాయం వీరిలో తొణికిసలాడుచూ ఉంటుంది. తిథి, వార, నక్షత్ర, యోగ కరణములను గమనించ కుండా వెంకటయ్య గారు ప్రయాణం చేసేవారు కారు. నిగర్వులు, నిజాయితీ పరులు. ఆచి, తూచి మాట్లాడే వెంకటయ్య గారు మహబూబ్ నగర్ జిల్లా కొడంగల్ గ్రామములో జన్మించారు. వీరిది సనాతన సాంప్రదాయాలు గల కుటుంబము. కొడంగలులోని మాధ్యమిక పాఠశాలలో

చదువు కొన్నారు. శ్రీమతి దేవమణి వీరి సతీమణి. 'కొడంగలులోని ఓరియంటల్ కాలేజి' కరెస్పాండెంట్. శ్రీ రోశయ్య గారు అధ్యక్షులుగా ఉన్న కాలములో వీరు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభకు ప్రధాన కార్యదర్శి. తెలుగు సాహిత్యం అన్నా, సంగీతమన్నా అమిత ప్రీతి గల వెంకటయ్య గారు కొడంగలులోని అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీకి అధ్యక్షులుగా ఉండినారు. వెనుకబడిన కులాల వారి సంఘానికి అధ్యక్షులుగా ఉండి, వారి అభివృద్ధికి గట్టిగా కృషి చేశారు.

1978 వరకూ శాసన సభ్యులుగా ఉన్న స్వర్గీయ వెంకటయ్య గారు 1978లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి అదే నియోజక వర్గము నుండి పోటీ చేశారు. కానీ విజయలక్ష్మిని చేజిక్కించుకోలేక పోయారు. పట్టు వీడని భగీరధుడు వెంకటయ్య గారు. 1985 మార్చి 5వ తేదీన రాష్ట్ర శాసన సభకు జరిగిన ఎన్నికల్లో కొడంగలు నియోజక వర్గము నుండీ తెలుగుదేశం పతాకచ్ఛాయలో తిరిగి పోటీచేసి గెలుపొందారు. ఆ తరువాత 1990లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పక్షం అభ్యర్థిగా ఇదే నియోజక వర్గము నుండీ పోటీ చేసి పరాజితులయ్యారు. గెలుపు, ఓటములతో ప్రసక్తి లేకుండా తమ పక్షం పతాకచ్ఛాయల్లో విశ్వాసముతో నిలిచిన వెంకటయ్య గారిని, ఆ పార్టీ ప్రసిడెంట్ శ్రీ యన్టీరామారావు గారు పిలిచి 1994 సాధారణ ఎన్నికల్లో అభ్యర్థిగా తమ పార్టీ తరపున పోటీ చేయించగా తిరిగి విజయాన్ని సాధించారు.

గత (1996 అగస్టు) నెల్లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసన సభా సమావేశాల్లో శ్రీ వెంకటయ్య గారి మరణానికి సానుభూతిని తెలుపు తీర్మానాన్ని ప్రవేశ పెట్టగా స్వపక్షం, పరపక్షం అనకుండా అన్ని రాజకీయ పక్షాల శాసన సభ్యులూ పలువురు వెంకటయ్య గారి మంచితనాన్నీ, కార్య దీక్షనూ, నిజాయితీని ఉగ్గడిస్తూ ప్రసంగించారు. ఆర్థికంగా చిక్కుల్లో ఉన్న వెంకటయ్య గారి కుటుంబాన్ని ఆదుకొనుటకు నిధిని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన రాగా పలువురు శాసనసభ్యులు ఎంతో ఉత్సాహముతో ముందుకు వచ్చి సహకరించారు.

పదవి ఉన్నా లేకున్నా వైశ్య సోదరులందరికీ అందుబాటులో ఉండి సహకరించడమే గాక వైశ్య సమాజ సమగ్రాభివృద్ధికి శక్తి వంచన లేకుండా వీరు కృషి చేశారు. ఆర్థికపుటిక్కట్టులలో ఉన్న వీరి కుటుంబాన్ని ఆదుకొనుటలో రాష్ట్రములోని వైశ్య సంఘాలన్నీ కూడ ప్రత్యేక శ్రద్ధతో కృషిచేయాలి.

జీవిత సభ్యత్వ చందా
రు.400/-

శ్రీ వాసవీ వీరబ్రహ్మేంద్ర ఆర్యవైశ్య నిత్యాన్నదాన సంఘం

రిజిష్టర్డు నెం. 328/94

బ్రహ్మంగారి మఠం - 516 503. కడప జిల్లా.

భారతదేశము లోని పవిత్ర పుణ్య క్షేత్రాలలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠమూ ఒకటి. కడప జిల్లాలో ఉన్న ఈ క్షేత్రాన్ని సందర్శించి, స్వామి వారి అనుగ్రహమునకు పాత్రులు కావలెనని భారత దేశములోని నలుమూలల నుండీ భక్తులు ప్రతి రోజూ వేల సంఖ్యలో వస్తున్నారు.

ఈ స్వామి వారిని తిలకించుటకు వచ్చే వైశ్య యాత్రీకులకు భోజన, నివాస వసతులు కల్పించుటకు - 8.2.1993వ తేదీన వసతి భవనములో నిత్యాన్నదాన సత్రమును ప్రారంభించారు. 5.11.1995 ఆదివారము ఈ సత్రమునకు శాశ్వత భవనమును నిర్మించుటకు శంఖుస్థాపన జరిగింది.

ఈ అన్నదాన సంఘానికి

రూ.10,116/-లు ఇచ్చిన దాతలు శాశ్వత మహారాజ పోషకులు గానూ,

రూ.5,116/-లు ఇచ్చిన దాతలు శాశ్వత రాజ పోషకులు గానూ,

రూ.2,116/-లు ఇచ్చిన దాతలు పోషకులు గానూ ఉంటారు.

రూ.1,116/-లు ఇచ్చిన దాతల పేర ఒక రోజు ఒక పూట భోజనం.

భవన నిర్మాణానికి 50 వేల రూపాయలు ఇచ్చిన దాత పేరున నూతన అన్న సత్రములో ఒక గదిని నిర్మిస్తారు.

రూ.10,116/-లు ఇచ్చిన వారు స్థల దాతలుగా ఉంటారు.

ఈ సత్రం భవన నిర్మాణానికీ, నిత్యాన్నదాన పథకానికి విరాళాలు ఇవ్వదలచిన దాతలు నేరుగా, పై పేర క్రాస్ చేసిన చెక్కు కానీ, క్రాస్ చేసిన డి.డి.ని కానీ పై అడ్రసుకు పంపి, రసీదు పొందకోరుచున్నాము.

5 వేల రూపాయలకు పైబడి ఇచ్చిన దాతల ఛాయా చిత్రాలను పవిత్ర నామాలతో అన్న సత్ర భవనమునందు ఉంచుతారు.

ఈ పవిత్ర కార్యక్రమానికి ఉదార హృదయముతో సహకరించవలసిందిగా ఉదార హృదయులైన వైశ్య మహనీయులను కోరుచున్నాము.

"ప్రజాబంధు" "దానశీల"

జూటూరు శరభయ్య
కార్యదర్శి

కామిశెట్టి సుబ్బరావు
అధ్యక్షులు

నేను నాదేశం

(గత సంచిక తరువాయి)

ఈ సంకల్పాన్ని నెరవేర్చుకోవాలను కొన్న ఒక్క సంవత్సరానికి సరియైన వ్యక్తి - ఈ పనికి పూనుకొని జయప్రదం చెయ్యగలరనే వారు- విద్వాన్ విశ్వంగారు లభించారు. అటు తర్వాత కొన్ని వారాల్లోనే ప్రజాసేవ తప్పక చెయ్యాలని కోరే నలుగురు పాత స్నేహితులు ముందు కొచ్చారు. ప్రజలకు వాస్తవంగా సహాయం చెయ్యగలిగితే, డబ్బు సేకరించగలమనే దృఢనమ్మకం గల ఈ స్నేహితులు ఈ పనిని తక్షణమే ప్రారంభించునట్లు ప్రోత్సహించారు; ఇంతేకాదు, ఆర్థిక విషయంలో భయపడ నవసరంలేదని అభయహస్త మిచ్చారు. ఏ తత్ఫలితంగా మద్రాసులో "ఇంటింటి విజ్ఞానమాల" అను సంస్థను 21 మే 1951 సంవత్సరంలో రిజిష్టర్డు చేయించితిమి. దీనిని ఆంధ్రులు ఆదరిస్తారని, జయప్రదంగా నెరవేరగలదని నమ్మకం ఇప్పటికి కలిగింది. నాకు ఇప్పుడు మరొక కోరిక కలుగుతున్నది. ఈ "ఇంటింటి విజ్ఞానమాల" ద్వారా ప్రకటింపబడిన పుస్తకాలతో "ఆంధ్ర విజ్ఞాని" పరీక్షలు పెట్టించి, అవసరమైతే కరెస్పాండెన్సు ద్వారా విద్యార్థులకు సహాయంచేస్తూ, వేలూ, లక్షలూ రూపాయలు అవసరం లేకుండానే ఆంధ్రదేశంలో విజ్ఞానాభివృద్ధిని కల్గించ గలమని ఆశించుతున్నాను.

సుభద్రమ్మగారు - బిడ్డలు

ఇది నా జీవిత చరిత్ర; స్వీయచరిత్ర. కాబట్టి నా కుటుంబాన్ని గురించి వ్రాయకపోతే ఈ పుస్తకం పూర్తికాజాలదు. ముఖ్యంగా నా సుభద్రను గురించి వ్రాయక తప్పదు.

అయితే, నా భార్యను గురించి వ్రాసుకోడానికి సిగ్గువేస్తుంది. వాస్తవమే! అయినా ఇలాంటి అనవసరపు మొగ మాటాలతో మానివెయ్యడం మంచిదికాదు.

నా సుభద్ర మామూలు భార్యల వంటిది కాదు. ఆమె విద్యావంతులైన భారత స్త్రీలలో ఎన్నదగిన ఆదర్శ గృహిణి. ఇక మీదట ఇలాంటి స్త్రీల సంఖ్య పెరుగుతూ వుంటుంది. ఇప్పుడు మాత్రం మన సంఘంలో యిలాంటివారు అరుదు.

నాకు భార్య అవుటకు ముందే తన శక్తి-సామర్థ్యాలను బాగా అభివృద్ధి చేసుకొన్నది. నైతిక, ఆధ్యాత్మిక విషయాలను, మానసిక శాస్త్రాన్ని, నవీన విద్యావిధానాలను చదివి, అనుభవంలోకి తెచ్చుకొని ప్రవీణురాలైనది. సంగీత సాహిత్యాలలోను, లలిత కళలయందును -ఒక్కమాటలో చెప్పాలంటే సంస్కారము గల సరస్వతి. పై విషయాల్లో ఆమెకు నికరమైన సిద్ధాంతాలూ, దృక్పథమూ ఉన్నాయి; కాని ఇవి నాలో అంతగా అభివృద్ధి కాలేదు. అందువల్ల ఆమె సాంగత్యమువల్ల నా జీవితంలో వెలుతురు వచ్చి జీవితాన్ని అర్థం చేసుకొనేలా చేసినది. ఏదోతోచినప్పుడు ఉద్రేకంతో చెయ్యడంపోయి, మంచి చెడ్డలు,

ముందు వెనుకలు ఆలోచించి చేసేలాగున మార్గదర్శిని అయింది.

"పరులకు అపకారం చేసేవ్యక్తి తన భార్యకు, బిడ్డలకు, దేశానికి కూడా అపకారం చెయ్యగలడు" అని మానసిక శాస్త్రాన్ని గ్రహించి, నా జీవితాన్ని సంస్కరించుకోమని సలహా యివ్వడమే గాక, తన జీవితంలో ఆదర్శంగా పెట్టుకొన్న సుశీల.

ఒకరికి లోబడకుండా జీవించడం, నిరాడంబర జీవితం, ప్రతిఫలం కోరని సంఘసేవ ఆమె ఆదర్శాలు. అవి నాకూ, బిడ్డలకూకూడా అలవాటుపడుతూ వచ్చాయి. నేనూ, బిడ్డలూ, బంధువులూ, మిత్రులూ కూడా ఆమెవల్ల సంస్కారం పొందితిమి.

ఆమెలో అభివృద్ధికి రాని కొన్ని శక్తులు నాలోవచ్చి యుండవచ్చును. అందువల్ల మాలో పరస్పరం గౌరవం ఏర్పడింది. మేము మొదట యావజ్జీవిత మిత్రుల మైనాము. 1929 లో ప్రారంభమైన పరిచయం క్రమంగా పరస్పర గౌరవంగా మారినది; తరువాత స్నేహము, ప్రేమ కలిగాయి. ఆమెకు నేను ఎంతో ఋణపడి ఉన్నాను. భోజనాల్లో రుచులు గ్రహించడం మొదలుకొని సంగీత సాహిత్యాల్లో అభిరుచి కల్గించడం, చివరకు నైతికంగానూ - అధ్యాత్మికంగానూ లోతుగా అర్థం చేసుకొనే వరకూ నా జీవితంలో ఆమెకు భాగమున్నది. ఆమె సమ్మతి ప్రోత్సాహాలు ఉన్నందుననే పది సంవత్సరాల కాలము నిశ్చింతగా రాజకీయ రంగంలో గడిపాము. మొహమాటం మానేసి మామూలు సాంప్రదాయాలను లక్ష్యపెట్టక నా భార్యను గురించి నేను యిలా వ్రాసినప్పుడు నాతోను, నా భార్యతోను పరిచయం లేనివారికి ఆశ్చర్యం కలుగవచ్చు.

మనస్త్రీలలో అభివృద్ధికి రాని శక్తులెన్నో అంతర్గతంగా వున్నాయి. వాటిని వృద్ధికి తెస్తే మన సంసారజీవితం ఎంత ఆనందమయంగా ఉంటుందో అనుభవించిన ఏ కొద్దిమందికి మాత్రమో అర్థంకాగలదు. ఇది నా అదృష్టం.

ఆమె చేస్తూవున్న సంఘసేవలను గురించి ఇచ్చట కొంత వ్రాయడం సమంజసమే ననుకుంటాను.

పురాతన క్రూర సాంప్రదాయాల మీద చిన్నప్పటినుండి ఆమెకు అయిష్టం. తన పినతల్లి ఎనిమిది సంవత్సరాల వయసులోనే వితంతువయింది. ఆమె తరుణ వయస్సులో నున్నప్పుడు వెంట్రుకలు తీయించాలని పెద్దవారు ఎన్నో పర్యాయాలు చేసిన ప్రయత్నాలను సుభద్రమ్మగారు విద్యార్థినిగా వున్న కాలంలోనే ప్రతిఘటించి పోట్లాడి, తుదకు జయించింది. కులభేదాలను లక్ష్య పెట్టనందున తన అమ్మమ్మగారికి ఆగ్రహం వచ్చి, మనుమరాలితో దినముల కొలది మాట్లాడడం మానివేసేది.

ఆమెకు 18 సం॥ల వయస్సు రాకముందే 'మహిళా భారత సమాజాన్ని' (Women's Indian Association) శ్రీ అనిబిసెంటు, మిసెస్ జినరాజదాస్ మున్నగువారితో కలసి స్థాపించిన భాగ్యం ఆమెకు లభించినది. ఆసంస్థకు హైదరాబాదులో మొట్ట మొదట బ్రాంచిని స్థాపించి స్త్రీల కష్టాలను తొలగించుటకు పూనుకొన్నది. (ఇంకా వుంది)

జై శ్రీమన్నారాయణ | ఓం నమో వెంకటేశాయ | జై శ్రీమన్నారాయణ

విశ్వశాంతికై

శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానము

పేరు సోముల గ్రామము వారి

అఖండ శ్రీ లక్ష్మీ అష్టోత్తర సహిత శ్రీవిష్ణు సహస్ర నామస్తోత్రపారాయణ
మండల దినపర్యంత (41 రోజులు) మహోత్సవములు

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ జీయరు స్వామి వారి మంగళా శాసనములతో

ఆహ్వానము

భగవత్ బంధువులారా!

విశ్వశాంతికై పేరుసోముల గ్రామములో (కర్నూలు జిల్లా) వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి సన్నిధానములో భగవత్ ప్రేరణచే 12-11-96 నుండి 22-11-96 వరకు అనగా శ్రీ దాతృనామ సంవత్సర కార్తీక శుద్ధ పాడ్యమీ మంగళవారము నుండి మార్గశిర శుద్ధత్రయోదశీ ఆదివారము వరకు అఖండ శ్రీలక్ష్మీ అష్టోత్తర సహిత శ్రీవిష్ణు సహస్రనామస్తోత్ర పారాయణము అన్ని ప్రాంతాల విష్ణు సహస్రనామస్తోత్ర సంఘాల భక్తుల పరస్పర సహకారముచే జరుపబడును.

శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రమును పుస్తకములు చూచి గాని, చూడకుండాగాని పారాయణము చేయగల స్త్రీ, పురుషులందరినీ అపూర్వముగా జరుగనున్న ఈ కార్యక్రమములో పాల్గొనవలసినదిగా ఆహ్వానించుచున్నాము. ఈ అపూర్వమైన అవకాశము మీరందరూ తప్పక వినియోగించుకొని శ్రీ చెన్నకేశవ స్వామి కృపకు పాత్రులగుదురని ఆశిస్తున్నాము.

గమనిక: 1 ఈ పారాయణ కార్యక్రమములో పాల్గొను వారికి ఉచిత భోజన వసతులు కల్పించబడినది

Correspondence Address

1. **N. Ramanaiah, Sri Chennakesava Medical Agencies,**
   Old Post Office Road, KURNOOL - 518 001. Ph. No.: 21341, Res : 25966.
2. **K. Ramachary, Sri Kota Anjaneya Swamy Temple,**
   H.No. 62/86. KURNOOL - 518 001. Ph. No. : 25117.

ఇట్లు

తమ ఆగమనాభిలాషులు

నిచ్చెన మెట్ల రమణయ్య, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ దేవస్థానం

పేరు సోముల, సంజామల మండలము, కర్నూలు జిల్లా.

— పేరు సోములకు రావలసిన వారికి : —

వయా తాడిపత్రి, కోవెలకుంట్ల, జమ్మలమడుగు నుండి బస్సు సౌకర్యం కలదు.

వాస్తు శాస్త్రం - పిల్లి శాపాలకు ఉట్లు తెగవు

'సాముద్రిక వాస్తు విదుషీమణి' శ్రీమతి ఇ.లక్ష్మీకాంతమ్మ
ప్రొద్దుటూరు. ఫోన్ : 52239

విద్య స్పర్థతో వృద్ధి పొందుతుందన్నారు. స్పర్థ అంటే తన కంటె అధికగౌరవం పొందే వారికి హాని చేయాలనే దుష్టసంకల్పం కాదు. చెట్టు లేని చోట ఆముదపు చెట్టు మహావృక్షమని నానుడి. కనుక మహా వృక్షములను అన్నింటినీ కొట్టి వేస్తే, తానే మహా వృక్షమనే ప్రఖ్యాతి పొందవచ్చునని ఆముదపు చెట్టు భావిస్తే, అది లోక క్షేమ కరం కాదు. నలుగురు విద్యార్థులుంటారు. ఒకని కంటె ఒకడు ఎక్కువ మార్కులు సంపాదించు కొనవలెనని ప్రయత్నిస్తూ వుంటారు. వాని కంటె నేను అధిక గుణ సంపత్తి పొందవలెనని ఎవడు కృషి చేస్తాడో వాడు స్పర్థ కలవాడు. వాని స్పర్థ ఆరోగ్య కరమైనది. హానికరమైనది కాదు. లోక క్షేమకరమైనది.

శిష్టులు కార్య శూరులు. దుష్టులు ఘాతుకులు. మాటల్లో క్రియల్లో ఇద్దరికీ హస్తిమశకాంతరం. ఓర్వలేనివాడొకడు ఎదుటివాని చూచి యిలా దూషిస్తున్నాడు. "నీవు పందిపెంట తింటావు. నీవు మూత్రం త్రాగుతావు. నీవు పొరకలు వేసుకొని పోతావు... ఛీ ఛీ" అంటున్నాడు. అవలి వ్యక్తి శాంతముతో ఇలా అంటున్నాడు. "నీవు మిఠాయి తింటావు. పాలు త్రాగు తావు. పూల హారం వేసుకొని పోతావు. ఆహా ఆహా" ఈ ప్రత్యుక్తులు ఇరుగు పొరుగువారికి ఆశ్చర్యం కలిగించాయి. ఏమయ్యా! వానికి పోగాలం వచ్చి వాడు నిన్ను అనరాని మాటలన్నాడు. నీవు అంత కంటె ఘాటుగా తిడతావనుకొన్నాము. కాని, నీ మాటలు వింటూవుంటే మాకు చిత్రంగా వుంది అన్నారు. అపుడు ఈ శిష్టవ్యక్తి ఇలా అన్నాడు. ఆయన గొప్పవాడు. తాను తినే పదార్థాలు చెప్పాడు: నేను తినే పదార్థాలు నేను చెప్పాను. ఇందులో వింత యేముంది?

అమేధ్యం మీద రాయి వేస్తే, ఎగిరి మొగాన పడుతుంది. అంటే అధమునితో వాదులాడగూడదు అన్నమాట.

ఆకాశ రామన్న ఉత్తరాలు వ్రాస్తారు. అనరాని మాటలు అంటారు. చంపుతామని బెదరిస్తారు. ఇదంతా అశక్తదుర్జనత్వం. శాస్త్రరీత్యా విద్యాబలంతో ఎదిరించే శక్తి సామర్థ్యమూ లేనపుడు దుష్టులు దిగజారి పోతారు. తమ గోతి తాము త్రవ్వుకొంటారు. నరకానికి పోతారు. అంతే.

భీమరావు రామరావు అంబేద్కర్ గారు కీర్తిశేషులై నిలువెత్తు విగ్రహాలుగా దేశమంత టా వెలసి నీరాజనం అందుకొంటున్నారు. ఆ మహాపురుషుని యిల్లువాకిలి దర్శించి, అష్టదిక్కుల కొలతలు, గృహ నిమ్నోన్నత స్థితిగతులు, మక్కికి మక్కిగా అంతా కాపీ

వేసుకొని. ముందించి ప్రకటించి. అందరూ ఇదే నమూనా ఇల్లు నిర్మించుకొనండి. అందరూ అంబానీలవుతారు అని చెప్పగలరా?

తిరుమలలో శ్రీ వెంకటేశ్వరస్వామి వారి గుడి వుంది. మక్కీకి మక్కీ అదే ప్లాను గీచి, దేవళం నిర్మించి, విగ్రహప్రతిష్ఠ చేయించి, తిరుమలలో జరిగినట్లే నిత్య వైకుంఠంగా పూజాపురస్కారాలు, భక్తుల సేవలు జరుగుతాయని హామీ ఇవ్వగలరా?

శ్రీమున్రోగెడవారు భారతదేశ ప్రదాన నగరాలు, ప్రధాన మహాపురుషుల గృహాలు పరిశీలించి, పుస్తకం వ్రాశారు. పెద్దలందరికీ ఈశాన్యం పెరిగివుంది. కనుక ఈశాన్యం పెంచితే పెద్దలవుతారు అని సిద్ధాంతం చేశారు. ఇది సరి కాదు.

అసలు సిద్ధాంతకర్తగారు స్వయంగా ప్లాను ఇచ్చి, ఈశాన్యం పెంచి, బావి త్రవ్వించి, ఆ బావి నీటితో పునాదులు పెట్టించి, ద్వారబంధం నిలుపడానికి ముహూర్తము నిర్ణయించి, ఆ శుభకార్యానికి ఉత్సాహంతో హాజరు కావాలని వెళ్ళు చుండగా మార్గమధ్యంలో వారికి వినరాని వార్త చెవి సోకింది. గృహయజమానుల జ్యేష్ఠ పుత్రుడు ఆకస్మికంగా పరమ పదించాడు. వారికి అశనిపాతమై ఆ వార్త కలచివైచింది. కాని కారణం వాస్తుదోషమే అని తెలుస్తూ వుండినా, అది యెక్కడుందో వారికి అంతు చిక్కలేదు. అందుకే వారి పుస్తకంలో కొన్ని తమ సిద్ధాంతానికి విరుద్ధంగా వుండి మంచి ఫలితాలిచ్చినవి కలవని, తను స్వంతంగా వుండి దుష్ఫలితా లిచ్చినవి కలవని కొంత మార్జిన్ ఇచ్చారు. ఆ దోషం ఈశాన్యంలోనే వుందని గుర్తించ లేకపోయారు. కొన్ని కాకతాళీయంగా సరి పోవచ్చు. అంతమాత్రంతో సిద్ధాంతం చేయ కూడదు వాస్తవం విచారించాలి.

పురోహితులున్నారు. గృహ ప్రవేశానికి, ఉపనయనానికి. వివాహానికి ముహూర్తాలు పెడుతూవుంటారు. ఆ సమయానికి వస్తారు. మంత్రం చెప్పి, అక్షతలు వేసి వెళతారు. అంతే. తరువాత తిరిగి చూడరు. గృహ ప్రవేశం చేసిన దంపతులు చీకు చింత లేకుండ సుఖంగా వున్నారా? ఉపనయనం పొందిన వటువు గాయత్రి చేస్తున్నాడా? వివాహం చేసుకొన్న దంపతులు ఒద్దికతో కాపురం చేస్తున్నారా? వారికి సంతానం కలిగిందా? వగైరా విషయాలు పట్టించుకోరు. అంటే తాము ఇచ్చిన ముహూర్తము సరియైనదా? కాదా? అని పరిశీలించరన్నమాట. ఆధునిక వాస్తు ప్రచారకులు ఆ పురోహితులు ఉభయులు ఒకే రాశివారు. తాము ప్లాను ఇచ్చి వెళ్ళి పోతారు. తరువాత గృహస్థుల మంచిచెడ్డలు పట్టించుకోరు. అంటే తాము ఇచ్చిన ప్లాను సరియైనదా? కాదా? అని పరిశీలించరు. పరిశీలించకపోతే వాస్తవం తెలియదు. గొఱ్ఱెదాటు పద్ధతి పనికి రాదు. శాస్త్ర పరిజ్ఞానం అవసరం.

'యాచకో యాచకస్య శత్రుః' అన్నారు. అది భిక్షువుల విషయం. శాస్త్ర పండితులు భిక్షువులు కారు. లోకోపకారబుద్ధితో కృషి చేసేవారు.

ఒకరు విశేష ప్రజ్ఞతో ఒక క్రొత్త శాస్త్రం ప్రతిపాదిస్తే, నా కొంపకు నిప్పంటిస్తున్నారని వాపోవగూడదు. చంపేస్తామని బెదిరించ గూడదు. అది నీచలక్షణం.

వాస్తువేత్తకు భూగత వస్తుపరిజ్ఞానం కూడ అవసరం. ఈ మాట నేనిదివరకే చెప్పాను. ఒక ఇల్లు అంతా బాగుంటుంది. ఎక్కడా దోషం కనిపించదు. కాని, ఇంటిలో అశాంతి -- అర్థం కాని మనోవికలత ఉంటుంది. అటువంటి కేసులో భూగత వస్తు పరిశోధన అవసరం. జంతువుల, మనుష్యుల శల్యకంకాళాలు, నీచ వస్తువులు వుంటే అశాంతి తప్పదు. అవి యెక్కడ ఎంత లోతులో వున్నవి? దృష్టి సారించి పరిశోధించాలి. గుర్తించి, తొలగించి, పసుపునీళ్ళు చల్లి చప్పట వేస్తే సరిపోతుంది. పుణ్యాహవాచనం చేయించి నలుగురికి అన్నం పెడితే మరీ శుభదాయకం.

నవగ్రహాత్మకమైన ప్రపంచంలో నవగ్రహాత్మకుడైన నరుడు, నవగ్రహాత్మకమైన గృహమును తనకు శుభదాయకముగా మలచుకోవలెను.

ఒక క్షణం

ఇప్పుడు అమలులో ఉన్న అమ్మకం పన్ను చట్టాన్ని సవరిస్తూ మన రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సును విడుదల చేసిన విషయం మీకు తెలుసు. ఆ ఆర్డినెన్సులో కొన్ని మార్పులు జరుగునని తెలుస్తున్నందున ఆ ఆర్డినెన్సును ఈ సంచికలో ప్రచురించలేదు. మరు సంచికలో ప్రచురిస్తాము.

- సంపాదకులు

వివాహములు

చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి పుర ప్రముఖులు, శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవ్యాలయాలు, ఆర్యవైశ్య ధర్మసంస్థల సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు శ్రీ ఓరుగంటి బాలకృష్ణయ్య శ్రేష్ఠి గారి కుమారులు చి॥ నాగేశ్వర రావు గారి వివాహం, కడప జిల్లా రైల్వే కోడూరు శ్రీ కామిశెట్టి లక్ష్మీనారాయణ శ్రేష్ఠి గారి కుమార్తె చి॥ నీరజతో 8.9.1996వ తేదీన రైల్వే కోడూరు లోని ఆర్యవైశ్య సమాజములో వైభవంగా జరిగింది.

కడప జిల్లా కొండాపురం వైశ్య ప్రముఖులు శ్రీ ఆదిత్యా మినరల్ ట్రేడర్సు ప్రొప్రయిటర్ శ్రీ గ్రంధే రామమోహన్ రావు గారి కుమార్తె చి॥ పద్మజ వివాహం, హైద్రాబాద్ వాస్తవ్యులు కీ॥ శే॥ తాళ్ళపల్లె వెంకటేశ్వర్లు గారి కుమారులు చి॥ వేణు గోపాల్ గారితో 6.9.1996వ తేదీన ప్రొద్దుటూరు లోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవ్యాలయములో వైభవంగా జరిగింది.

గమనిక :- ఈ శీర్షికలో ప్రకటన కావాలనుకొను వారు రూ.116/-లు యం.ఓ. లేక డి.డి. ద్వారా పంపుచూ అవసరమైన వివరాలు వ్రాయాలి.



రైతులోకానికి మా శుభాకాంక్షలు

మీ పొలాల్లో పెరిగే పైర్లకు
వచ్చే తెగుళ్ళకు

మా "జ్యోతి బ్రాండు" మందులనే వాడండి

మాచే తయారుచేయబడే గెమాక్సిన్ 5%, 10%, B.H.C. 10% Dust & 50 % WDP, Malathion 5% Dust & 50% EC, Endosulphan 35% EC, Monocrotophos 36% WSC, Quinolphos 25% EC, Dimethoate 30% EC, Methyl Parathion 50% EC, Cypermethrin 10% EC, Fenvalrate 20% EC, మొదలగు క్రిమిసంహారక మందులు దేశవ్యాప్తంగా ఉపయోగించబడి తెగుళ్ళ నివారణకు అమోఘంగా పనిచేయుచున్నవి.


ఆదిత్యా మినరల్ ట్రేడర్స్

కొండాపురం (R.S.) కడపజిల్లా. PIN - 516 444

Vasavi

వాసవి

వైర్లు మరియు పైపులు






నాణ్యతకు, మన్నికకు, పేరెన్నికగన్నవి

తయారుచేయు వారు :

వాసవీ ఇండస్ట్రీస్
18/638 - బి, గుత్తిరోడ్,
గుంతకల్ - 515 801

VASAVI INDUSTRIES
18/638-B, Gooty Road,
GUNTAKAL - 515 801

PHILIVISION CT 2070



PHILIVISION

Colour TVs



PHILIPS

Authorised PHILIPS Dealers

Office : 6044

Resi . 6863

VASAVI GENERAL TRADERS

GUNTAKAL.

PIN-515 801

చక్కెర వ్యాధి, రక్తపోటు (బీ.పి.) పూర్తిగ బాగైనది.



డా. గ్రంథే రఘురామ గుప్త



డా. జి.వెంకట ప్రసాద్

'ఆయుర్వేద మార్తాండ' డాక్టర్ గ్రంథే రఘురామగుప్త గారికి, (మార్కాపురం. ప్రకాశం జిల్లా - 523 316.)

ఆర్యా !

నమస్సులు. నేను 20 సం॥లుగ బి.పి. తోను 10 సం॥లు పైగా షుగర్ వ్యాధితోను పీడింపబడితిని. ఎన్నో విధములగు ఔషధములు సేవించితిని. మద్రాసులోని డయాబెటిక్ రీసర్చ్ సెంటర్‌కు 3 పర్యాయములున్ను, ఢిల్లీలోని రాంమనోహర్ లోహియా ఆస్పత్రిలో ఒకసారి పరీక్షలు చేయించుకొని వారి సలహామేరకు ఔషధములు సేవించితిని. కాని, సదరు మందులు సేవించునంత వరకు మాత్రమే వ్యాధులు తగ్గుచుండెడివి. మీరిచ్చిన ఔషధములు నేను పథ్యము లేకుండ 10 మాసములు సేవించితిని. మీ ఔషధ ప్రభావము వలన, నాకు 6 మాసములకు పూర్తి ఆరోగ్యము కలిగినది. ఇప్పటికి ఒక సం॥నకు పైగా నాకు ఆ రోగ చిహ్నములు లేవు. నేను అపుడపుడు తీపి పదార్థములు కూడ తినుచున్నాను, మీ సిద్ధ వైద్యమునకు నా నమస్కారములు.

ఏనుగు చెట్టు వీధి,
ఒంగోలు. ప్రకాశం జిల్లా.
10.7.92.

భవదీయుడు
(Sd.) కొణిజేటి శ్రీమన్నారాయణ,
మాజీ మునిసిఫల్ కౌన్సిలర్

ఈ నెలలో మీా కర్తవ్యము

(21.9.1996 నుంచి 20.10.1996 వరకు)

మీరు పంపవలసిన A-2 రిటర్నును చలానాతోబాటు అందుకు సంబంధించిన అమ్మకం పన్ను శాఖాధికారికి పంపుటకు అక్టోబరు నెల 20వ తేదీయే చివరిది మీరు పంపు ఆ A-2 రిటర్నును చలానాతో బాటు కాకుండా, చెక్కుతో బాటు పంపాలను కుంటున్నారా? ఆ విధంగా ఆ A-2 రిటర్నును చెక్కు తోబాటు పంపుటను అక్టోబరు నెల 15వ తేదీ లోగా చేయాలి

మీరు పదవీ విరమణ చేయు ఉద్యోగులకు 1996 ఆగస్టు నెలలో చెల్లించిన జీతము, ఆ జీతములో తగ్గించి, పట్టుకొన్న ఆదాయపు పన్ను వివరాలనూ తెలుపు స్టేట్‌మెంట్ (సర్టిఫికెట్)ను అందుకు సంబంధించిన ఆదాయపు పన్ను అధికారికి ఈ సెప్టెంబరు నెల 30వ తేదీ లోగా పంపాలి.

మీరు 1996 ఆగస్టు నెల జీతములపై పట్టుకొన్న ఆదాయపు పన్ను వివరాలను తెలుపు 23వ నెంబరు ఫారాన్ని అందుకు సంబంధించిన ఆదాయపు పన్ను అధికారికి ఈ సెప్టెంబరు నెల 30వ తేదీలోగా చేర్చాలి.

ఇప్పుడు సరికొత్త గెటప్‌లో

అందమైన, ఆకర్షణీయమైన కంప్యూటరైజ్డ్ కంపోజింగ్ & మల్టీకలర్ ఆఫ్‌సెట్ ప్రింటింగ్‌లో

ప్రతి వైశ్యుని ఇంట్లో ఉండవలసిన పుస్తకాలు

- ✦ వైశ్య వైజయంతిక (వైశ్యప్రబోధినీ రజతోత్సవ సంచిక) రు.100/-
- ✦ శ్రీ వాసవీ వ్రత కల్పము రు.25/-
- ✦ వాసవి (శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి చరిత్ర) (నవలా రూపం) రు.15/-
- ✦ శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ (వేదోక్త) పూజావిధానము రు.5/-
- ✦ సంధ్యా వందనము (క్రియతో కూడ) రు.5/-
- ✦ శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ శతోత్తర, సహస్రనామావళి రు.5/-
- ✦ వైశ్యులు - శాఖలు - పర్యాయ పదాలు రు.5/-

● పోస్టేజి అదనం. ● పూర్తి సెట్ (7 పుస్తకాలు) తెప్పించుకొనే వారికి పోస్టేజి ఉచితం. ● పుస్తక విక్రేతలకు 25% కమీషన్ గలదు.

"వైశ్య ప్రబోధిని పబ్లికేషన్సు", 'వాసవీ భవన్'
7/512-1, జయనగర్ కాలనీ, కడప - 516 002. ఫోన్స్ : 25025, 24911

[illegible]

1997 జనవరి January

SUN ఆది [illegible]	పండుగలు [illegible]	5 [illegible]	12 [illegible]	19 [illegible]	26 [illegible]
MON సోమ [illegible]	[illegible]	6 [illegible]	13 [illegible]	20 [illegible]	27 [illegible]
TUE మంగళ [illegible]	[illegible]	7 [illegible]	14 [illegible]	21 [illegible]	28 [illegible]
WED బుధ [illegible]	1 [illegible]	8 [illegible]	15 [illegible]	22 [illegible]	29 [illegible]
THU గురు [illegible]	2 [illegible]	● 9 [illegible]	16 [illegible]	○ 23 [illegible]	30 [illegible]
FRI శుక్ర [illegible]	3 [illegible]	10 [illegible]	17 [illegible]	24 [illegible]	31 [illegible]
SAT శని [illegible]	4 [illegible]	11 [illegible]	18 [illegible]	25 [illegible]	పండుగలు [illegible]

1997 తెలుగు పంచాంగం క్యాలెండర్, ఆఫీస్ (ఇంగ్లీష్) క్యాలెండర్

కంప్యూటరైజ్డ్ కంపోజింగ్, ఆఫ్‌సెట్ ప్రింటింగ్ (సింగిల్ అండ్ డబుల్ కలర్)లో అందంగా, ఆకర్షణీయమైన ముద్రణలో కావలసినవారు వెంటనే సంప్రదించండి.

కడప పట్టణములో మొట్టమొదటి ఏకైక కంప్యూటరైజ్డ్ కంపోజింగ్, మల్టీకలర్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ ఫోన్స్ : 25025, 24911.

వాసవీ గ్రాఫిక్స్

"వాసవీ భవన్"
7/512-1, జయనగర్ కాలనీ,
కడప - 516 002.


శుభాకాంక్షలతో

● వాసవీ యాడ్స్ ● వైశ్య ప్రబోధిని
● వాసవీ ప్రింటర్స్ ● వాసవీ స్క్రీన్స్

INDIAS' FINEST SOUND SYSTEMS



RADIO'S
TAPE RECORDERS
TWO-IN-ONES



PHILIVISION

M/s. The Gupta Trading Company,
286, MAIN ROAD,
NANDYAL - 518 501 ✆ : 2276

AHUJA
PUBLIC ADDRESS
CASSETTE RECORDED

M/s. MADHAV INDUSTRIES

LESSES

Sri Gajalakshmi Ginning Shelling Factory
and
Sri Vishnu Cotton Press
Most Popular in Ginning & Pressing

NANDYAL
Kurnool Dist. (A.P.)

శరీరంలో శక్తికి, సంసారంలో అనురక్తికి! ప్రతిరోజు 2 క్యాప్సూల్స్ పాలతో సేవించండి.



ఓజోమెన్ క్యాప్సూల్స్



* ఆనందంగా, ఆరోగ్యంగా జీవించటం మీ లక్ష్యమైతే
* మీ శ్రీమతిని మరింతగా ప్రేమించటం మీ కోరికైతే
* తరిగిపోని యవ్వనశక్తి మీకు కావాలంటే
* సుఖమయ దాంపత్యజీవితం మీ ధ్యేయమైతే

(అన్నిటికీ మీకు) కావలసినది ఓజోమెన్ క్యాప్సూల్స్
ఇవి ప్రకృతి ప్రసాదించిన వనమూలికలు మరియు ఖనిజముల మిశ్రమము. ఎంతకాలమైనను వాడవచ్చును. పథ్యంలేదు. ఎటువంటి దుష్ఫలితాలు ఉండవు.



ఫిజికెమ్ లేబరేటరీస్

స్టెర్లింగ్ రెమిడీస్
PO బాక్సు నెం : 184,

Licence No.50 POST WITHOUT PREPAYMENT
VYSYA PRABODHINI R.N. 15591/69. Postal Regd. No. H-CD-1

Printed, Edited & Published by P. Lakshmi Kantham Sreshty
M/s. Vasavo Printers, CUDDAPAH - 516 002. ✆ : 25025.

వైశ్య ప్రబోధిని

తెలుగు మాస పత్రిక

శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి



ఆగస్టు 1996